ప్రజాశక్తి

బుధవారం 7 ఫిబ్రవరి 2024

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

అమ్మో వెల్లుల్లి



- ఆల్ టైం రికార్డు ధరల ఘాటుతో జనం బెంబేలు
- బహిరంగ మార్కెట్లో కిలో రూ.400 పైమాటే
- 'నాగ్‌పూర్ స్టాక్ మార్కెట్ మాఫియా' నియంత్రణే కారణమా?

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

వెల్లుల్లి ధర.. జనాన్ని భయపెడుతోంది. బహిరంగ మార్కెట్లో కిలో రూ.400పైనే ఉందంటే పరిస్థితిని అర్థం చేసుకోవొచ్చు. నెలనెలా పెరిగిపోతున్న వెల్లుల్లి ధరలతో గార్లిక్ ట్రేడింగ్ కంపెనీలు, వ్యాపారులు వందలు, వేల కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వెల్లుల్లి ధర కొద్ది నెలలుగా పెరుగుతూ పోతుండటంతో విశాఖ వాసుల్లో చాలా మంది వీటి వినియోగం తగ్గించారు.

ధర ఎందుకిలా..

దేశంలో వెల్లుల్లి పంట సాగు ఉత్పత్తులు ఏడాదిలో రెండు దఫాలుగా వచ్చే 'బిగ్ మార్కెట్'గా ముంబయికి సమీపంలోని నాగ్‌పూర్ పేరుగాంచింది. ఇక్కడ సుమారు 120కి పైగా వెల్లుల్లి ట్రేడింగ్ కంపెనీల పెత్తనం ఈ సరుకుపై కొనసాగుతోంది. చాలా రాష్ట్రాలకు ఇక్కడ నుంచే వెల్లుల్లి ఎగుమతి అవుతోంది. దేశంలో ఇటీవల కురిసిన వర్షాలు, మహారాష్ట్రలోని పూణె, నాశిక్‌లలో పడ్డ వర్షాలతో వెల్లుల్లి పంట తీవ్రంగా దెబ్బతింది. సుమారు 32 వేల హెక్టార్లలో ఈ వెల్లుల్లి సాగు జరుగుతుండగా 20 వేల హెక్టార్లలో ఈ సాగుపై తీవ్ర వర్షాల ప్రభావం పడింది. తొలి నుంచీ నాగ్‌పూర్ స్టాక్ మార్కెట్‌లో మిగతా 2లో..

కనీసం రూ.100 ఉంటేగానీ వెల్లుల్లి రావడం లేదు

కిలో సంగతి దేవుడెరుగు.. కనీసం రూ.100 వెచ్చిస్తేగానీ వెల్లుల్లి ఇవ్వడం లేదు. ఇలా అయితే రానున్న రోజుల్లో వంటల్లో వెల్లుల్లి కనిపించకుండా పోతుంది. వంటకారంలో ప్రధాన వస్తువు అయిన వెల్లుల్లిని మరిచిపోవాల్సిందే.

- మల్లికాంబ, గృహిణి, విశాఖపట్నం

వేలాది మంది యువతనుద్దేశించి మాట్లాడుతున్న నిక్

యువతరంతో ఉజ్వల భవిష్యత్తు

- ఆత్మవిశ్వాసంతో అడుగేస్తే ప్రపంచాన్ని మార్చొచ్చు
- ప్రపంచ ప్రఖ్యాత మోటివేషనల్ స్పీకర్ నిక్
- ఎయులో వందలాది మందితో కార్యక్రమం

వార్త మెయిన్‌లో..

ఎసిబి వలలో పంచాయతీ కార్యదర్శి

వార్త 5లో..

విమ్స్‌లో వైద్యుల భర్తీకి 9న ఇంటర్వ్యూలు

వార్త 3లో..

భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలి

వార్త 7లో..

ఉపాధ్యాయ పోస్టులన్నింటినీ భర్తీ చేస్తూ..

మెగా డిఎస్‌సి ప్రకటించాలి : సిపిఎం

ప్రజాశక్తి - అనకాపల్లి : రాష్ట్రంలో 25 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండగా కేవలం 6100 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం నిరుద్యోగులను మోసం చేయడమే అవుతుందని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం తెలిపారు. ఉపాధ్యాయ పోస్టులన్నింటినీ భర్తీ చేస్తూ మెగా డిఎస్‌సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మెగా డిఎస్‌సి కోసం లక్షలాది మంది నిరుద్యోగులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గతంలో చేసిన వాగ్ధానాన్ని అమలు మిగతా 2లో..

ఏమార్చేశారు..!

- మాజీ మంత్రి ఒత్తిడితో నివాస స్థలాన్ని అపార్టుమెంట్లుగా మార్చిన వైనం
- తహశీల్దార్ హత్య కేసులో వెలుగులోకి పలు విషయాలు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో : తహశీల్దార్ ఎస్.రమణయ్య హత్యకేసులో కేంద్ర బిందువుగా మారిన జ్యూయల్ అపార్టుమెంట్ స్థలం పక్కాగా ప్రభుత్వానిదే అని రూఢీ అవుతోంది. మధురవాడ - రుషికొండ పరిధిలోని సర్వే నెంబరు 380/1లోని 100 ఫ్లాట్ల అపార్టుమెంట్ స్థలాన్ని గత ప్రభుత్వ హయాంలో 2015లోనే జిల్లాకు చెందిన నాటి మంత్రి నలుగురు వ్యక్తుల ద్వారా కొనిపించారని తాజాగా వెల్లడైంది. వారి పేర్లతో సహా మధురవాడ రిజిస్ట్రేషన్ ఆఫీసులో రికార్డు లభ్యమైంది. ఇలా ఈ ప్రభుత్వ భూమిని తొలుత చేజిక్కించుకున్నారు. 388 మిగతా 2లో..

'ఉక్కు' ప్రైవేటీకరణ ఆగే వరకూ పోరాటం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగే వరకూ పోరాటం కొనసాగుతుందని హెచ్‌పిసిఎల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు స్పష్టం చేశారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన రిలేదీక్షలు మంగళవారానికి 1041వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో హెచ్‌పిసిఎల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు డి.కిషోర్, జె.ఈశ్వరరావు, ఎస్.లోకేష్, టి.అచ్యుతరావు, పి.పైడిరాజు కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఇంతలా అభివృద్ధి చెందడానికి మిగతా 2లో..



మొదటి పేజీ తరువాయి..

అమ్మో వెల్లుల్లి

బడా వ్యాపారుల మాఫియా వెల్లుల్లిపై కొనసాగుతూ వస్తోంది. గడచిన ఆరు నెలల్లో లభ్యమైన వెల్లుల్లి ధరలను అమాంతంగా వీరు పెంచేసుకుని పబ్బం గడుపుకుంటున్నారని విశాఖపట్నానికి చెందిన పలువురు వెల్లుల్లి వ్యాపారులు చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ మొత్తంగా పలు మార్కెట్లలో వెల్లుల్లి కొరత ఏర్పడగా, ఉన్న చోట్ల ధరాఘాతంతో వినియోగదారులు బెంబేలెత్తిపోతున్నారని విశాఖకు చెందిన వెల్లుల్లి ట్రేడర్ జానకీరామ్ రాజేష్ 'ప్రజాశక్తి' వద్ద వెల్లడించారు. కిలో రూ.400 పైచిలుకు ధరకు ఎగబాకడం వల్ల క్వింటాకు రూ.8500 వరకూ అదనంగా పెరిగి భారంగా మారిపోయిందని తెలిపారు. ఇలా నాగ్‌పూర్ మాఫియా మార్కెట్‌ను గుప్పెట్లో పెట్టుకుని రూ.వందల కోట్లును నెలనెలా కొల్లగొడుతోందని వెల్లడించారు.

ధరలు దిగాలంటే కొత్త పంట రావాల్సిందే..

వర్షాలకు దెబ్బతిన్న తర్వాత వేసిన కొత్త పంట మార్కెట్‌లోకి ఇంకా రాకపోవడంతో నెలనెలా వెల్లుల్లి ధరలు పెరిగిపోతున్నాయి. కొత్త వెల్లుల్లి పంట మార్కెట్‌లోకి ఏప్రిల్‌లో వచ్చే అవకాశముంది. అప్పటి వరకూ వెల్లుల్లి ధరలు పెరిగే అవకాశమే ఉంది. గడచిన నాలుగు నెలల్లో 5 దఫాలు వెల్లుల్లి ధరలు అమాంతంగా పెరగడం వినియోగదారులకు భారంగా మారింది. ఒక్కసారిగా భారీగా పెరిగిపోయిన ధరతో మార్కెట్‌లో అనేక చోట్ల వెల్లుల్లి కానరావడం లేదు. గతంలో పావు కిలో రూ.20కే లభ్యమైన వెల్లుల్లిని నేడు రూ.100 నుంచి రూ.150 దాకా మార్కెట్‌లో అమ్ముతున్నారు. కిలో ధర 3 నెలల క్రితం రూ.300 ఉండగా నేడు రూ.400 దాటేయడంతో వినియోగదారులు కొనడం మానుకున్నారు.

ఇలా అయితే వంటల్లో వెల్లుల్లిని మరచిపోవాల్సిందే

పెరిగిన వెల్లుల్లి ధరల భారంతో సామాన్యులు తమ వంటకాలు, ఆహారం నుంచి వెల్లుల్లిని వదిలేసుకునే పరిస్థితులు వస్తున్నాయి. ప్రభుత్వం బాధ్యత తీసుకుని బజార్లలోని చౌక ధరల దుకాణాల్లో సబ్సిడీపై వెల్లుల్లిని అమ్మేలా చర్యలు తీసుకోవాలి

- కందిమల్ల రాజు, విశాఖపట్నం

మెగా డిఎస్‌సి ప్రకటించాలి : సిపిఎం

చేస్తారని ఎదురు చూసిన వారికి తాజా ప్రకటన నిరాశ పరిచిందని తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఏనాడూ లేని విధంగా ఈ ఐదు సంవ్సతరాల కాలంలో ఒక్క డిఎస్‌సి కూడా ప్రకటించకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. సుదీర్ఘకాలంగా యువజన సంఘాలు, నిరుద్యోగ యువత పోరాడిన ఫలితంగా కంటి తుడుపు చర్యగా 6100 పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించారని తెలిపారు. ఇవి కూడా అన్ని జిల్లాలు, కేటగిరీలను సమగ్రంగా రూపొందించలేదని పేర్కొన్నారు. డిఎస్‌సి ప్రకటించిన వాటిలో కూడా అనేక నిబంధనలు పెట్టారని, ఎప్పుడో రద్దు చేసిన అప్రెంటిస్ విధానాన్ని పున:ప్రవేశపెట్టి రెండేళ్లు గౌరవ వేతనం ఇస్తామని ప్రకటించడం దుర్మార్గమన్నారు. గడిచిన నాలుగేళ్లలో కొత్తగా ఉద్యోగాల కోసం రాష్ట్రంలో సుమారు 10 లక్షల మంది అభ్యర్థులు లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి కోచింగ్‌లు తీసుకొని నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్న తరుణంలో ప్రభుత్వం ప్రకటించిన సంఖ్యను చూసి వారంతా నిరుత్సాహపడ్డారన్నారు. రాష్ట్రంలో వివిధ రకాల ఉపాధ్యాయ పోస్టులు సుమారు 25 వేలు ఉన్నాయని, ఇవిగాక రానున్న జూన్‌లో మరిన్ని పోస్టులు ఖాళీ అవుతున్నాయని, వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని మెగా డిఎస్‌సి ప్రకటించాలని కోరారు.

ఏమార్చేశారు..!

జిఒ ప్రకారం ఇళ్ల స్థలాలకు దీన్ని ఇవ్వాల్సి ఉంది. కానీ రికార్డుల్లో అలాగే రాసుకుని అమ్మేశారు. తర్వాత తెలివిగా 22ఎలో చేర్చేశారు. అంటే కొనేసి అమ్మేశాక 22ఎలో చేర్చారు. అప్పటికే అపార్టుమెంట్లు తయారయ్యాయి. ఆ తర్వాత మళ్లీ 2019కు ముందు 22ఎలో పెట్టేశారు. ఈ వ్యవహారంలో రియల్టర్ మురారి సుబ్రమణ్యం గంగారావును కన్వేయన్స్ డీడ్ సెటిల్‌మెంట్‌కు రెవెన్యూకు వదిలారని రూఢీ అవుతోంది. దీనిపైనా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున విచారణ చేపట్టాలని ఆదేశించినట్లు తెలుస్తోంది.

'ఉక్కు' ప్రైవేటీకరణ ఆగే వరకూ పోరాటం

స్టీల్‌ప్లాంట్‌నే కారణమన్నారు. వేలాది మందికి ఈ కర్మాగారం వల్లే ఉపాధి అవకాశాలు దక్కాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలకు మరింత ప్రోత్సాహం అందించాల్సింది పోయి మోడీ సర్కారు ప్రైవేటుపరం చేయడానికి పూనుకోవడం దారుణమన్నారు. రాష్ట్రంలోని రాజకీయ పార్టీలన్నీ ఒక్కతాటిపై నిలిచి కేంద్రంతో పోరాటం చేసి ప్లాంట్‌ను కాపాడాలన్నారు. బిజెపికి మద్దతు తెలిపి, ప్రైవేటీకరణకు సహకరించే వారికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్-భువనేశ్వర్ మధ్య ప్రత్యేక రైళ్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ప్రయాణికుల అదనపు రద్దీని నియంత్రించే క్రమంలో ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్ - భువనేశ్వర్ మధ్య ప్రత్యేక రైళు నడపనున్నట్టు రైల్వే సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె.త్రిపాఠి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 06073 డాక్టర్ ఎంజిఆర్ చెన్నయ్ సెంట్రల్ - భువనేశ్వర్ స్పెషల్ ఫిబ్రవరి 5 నుంచి ఏప్రిల్ 29 వరకు ప్రతి సోమవారం రాత్రి 23.45 గంటలకు డాక్టర్ ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11:15 గంటలకు దువ్వాడ చేరుకుని మరలా 11.17 గంటలకు బయలుదేరి సాయంత్రం 18.30 గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుందని తెలిపారు. అదేవిధంగా 06074 భువనేశ్వర్ - డాక్టర్ ఎంజిఅర్ చెన్నై సెంట్రల్ స్పెషల్ 6 ఫిబ్రవరి నుండి 30 ఏప్రిల్ వరకు ప్రతి మంగళవారం రాత్రి 21.00 గంటలకు భువనేశ్వర్‌లో బయలుదేరి మరుసటి రోజు తెల్లావారుజాము 03:42 గంటలకు దువ్వాడ చేరుకుంటుందని, మరలా 03.44 గంటలకు బయలుదేరి అదేరోజు మధ్యాహ్నం 15.00 గంటలకు డాక్టర్ ఎంజిఅర్ చెన్నై సెంట్రల్‌కు చేరుతుందని అన్నారు. ఈ రైళ్లు గూడూరు, విజయవాడ, రాజమండ్రి, సామర్లకోట దువ్వాడ, విజయనగరం, పలాస మీదుగా ప్రయాణిస్తాయని తెలిపారు.

'కారా కథలు - సామాజిక వాస్తవికత' గ్రంథావిష్కరణ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఆచార్య వెలమల సిమ్మన్న రాసిన 'కారా కథలు - సామాజిక వాస్తవికత' గ్రంథాన్ని ఆకాశవాణి విశాఖపట్నం కార్యక్రమాల విభాగాధిపతి పివి.రాంగోపాల్ ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాంగోపాల్ మాట్లాడుతూ కారా కథల వైవిధ్యాన్ని, విశిష్టతను వివరించారు. కారా రాసిన 'సంకల్పం' కథ చాలా గొప్పదని కొనియాడారు. ఆచార్య సిమ్మన్న తన గ్రంథాన్ని ఆకాశవాణి విశాఖపట్నం పూర్వ ఎనౌన్సర్ డాక్టర్ కానేటి మధుసూదన్‌కు అంకితం ఇచ్చారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ కారా సుప్రసిద్ధ కథకులని ప్రశంసించారు. ఆచార్య సిమ్మన్నకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రంథకర్త సిమ్మన్న మాట్లాడుతూ కారా కథల గొప్పతనాన్ని వివరించారు. ఎయు తెలుగు విభాగం పూర్వ విశ్రాంత ఆచార్యులు ఆచార్య కొండపల్లి సుదర్శన్ రాజు మాట్లాడుతూ

గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

సిమ్మన్న అనేక రచనలతో తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఆకాశవాణి విశాఖపట్నం సీనియర్ ఎనౌన్సర్ డాక్టర్ బండి సత్యనారాయణ, అరసం ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, విశాఖ సంస్కృతి మాస పత్రిక సంపాదకులు శిరేల సన్యాసిరావు, రాంభట్ల నృసింహ శర్మ, డాక్టర్ మోకా ప్రతాప్ పాల్గొన్నారు.

విశాఖలో ఎన్‌డిసి బృందం పర్యటన

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 16 మందితో కూడిన జాతీయ భద్రతా కళాశాల (నేషనల్ డిఫెన్స్ కాలేజీ) ఢిల్లీ బందం విశాఖలో పర్యటించింది. మూడు రోజుల పాటు జిల్లాలో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును ఈ బృందం పర్యవేక్షణ చేయనుంది. ఈ క్రమంలో ఎయిర్ వైస్ మార్షల్ మనీష్ కుమార్ గుప్తా నేతృత్వంలోని ఈ బృందం మంగళవారం విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జునను కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో కలిసింది. జిల్లాలో పర్యటిస్తున్న బృంద సభ్యులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వైద్యం, విద్య, వ్యవసాయం, యువతకు వృత్తి నైపుణ్యత, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలను తెలియజేశారు. ఈ బృందంలో ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్‌కు చెందిన అధికారులు, వివిధ దేశాలకు చెందిన సైనిక అధికారులు ఉన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ పాల్గొన్నారు.

ఎన్‌డిసి బృందంతో చర్చిస్తున్న కలెక్టర్ మల్లికార్జున

సిఐఐ ఆధ్వర్యాన ఎంఎస్‌ఎంఇ సదస్సు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సిఐఐ - సొసైటీ ఆఫ్ ఇండియన్ డిఫెన్స్ మాన్యుఫాక్చరర్స్ (ఎస్ఐడిఎం), రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన రక్షణ ఉత్పత్తి విభాగం సహకారంతో మంగళవారం ఉదయం నగరంలో ప్రాంతీయ ఎంఎస్‌ఎంఇ సదస్సు నిర్వహించారు. మేకిన్ ఇండియా, స్వదేశీకరణ కార్యక్రమాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించుకునేందుకు, వివిధ భౌగోళిక ప్రాంతాల్లో ఎంఎస్‌ఎంఇలను క్షేత్రస్థాయిలో నిమగ్నం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్.యువరాజ్ మాట్లాడుతూ సముద్ర భద్రతలో ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న ప్రాముఖ్యతను, రక్షణ ఉత్పత్తిలో ప్రాంతీయ ఎంఎస్‌ఎంఇలకు తోడ్పడే సామర్థ్యాన్ని వివరించారు. ఎంఎస్‌ఎంఇ పార్కు ఏర్పాటుకు నామమాత్రపు ధరలకు భూమిని అందిస్తామని, ఇది ప్రాంతీయ స్థావరంగా పనిచేస్తుందని, ఎంఎస్‌ఎంఇలకు రంగాల వారీగా గుర్తింపును సులభతరం చేస్తుందని అన్నారు. భారత నావికాదళంలోని నేవీ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ జనరల్ వైస్ అడ్మిరల్ జి.శ్రీనివాసన్ మాట్లాడుతూ సదస్సు థీమ్‌ను ప్రశంసించారు. కార్యక్రమంలో నగరానికి చెందిన పలు పరిశ్రమల ప్రతినిధులు, రక్షణ రంగ అధికారులు, సిఐఐ సభ్యులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ అంచనా బడ్జెట్‌కు ఆమోదం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధర్యంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సవరణ బడ్జెట్, 2024-25 బడ్జెట్ అంచనాలకు ఆమోదం లభించింది. జిల్లాలోని గ్రంథాలయాల్లోని మౌలిక వసతులు, అభివృద్ధి చర్యలు చేపట్టేందుకుగాను రూపొందించిన బడ్జెట్ అంచనాలపై రామాటాకీస్ సమీపంలోని శ్రీనగర్ కాలనీలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో సుదీర్ఘ చర్చ సాగింది. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కొండా రాజీవ్ సమావేశానికి అధ్యక్షత వహించగా సభ్యులు పలు అంశాలపై చర్చించి వారి సలహాలు, సూచనలు అందజేశారు. 2023-24 ఆర్థిక సంవత్సర సవరణ బడ్జెట్, 2024-25 బడ్జెట్ అంచనాలకు సంబంధించిన పద్దులపై సభ్యులు చర్చించి ఆమోదం తెలిపారు. సమావేశంలో విద్యాశాఖ ఎడి జి.లక్ష్మణరావు, డిపిఒ కార్యాలయ ఎఒ బివికె.సత్యనారాయణ, వయోజన విద్యాశాఖ ఎడి డి.చిన్నికృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్‌సిహెచ్.వెంకటరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి ఉద్యోగుల అర్ధనగ్న ప్రదర్శన

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఎపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ విశాఖ రీజనల్ కమిటీ ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద జరుగుతున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 20 రోజులకు చేరాయి. సమస్యల పరిష్కారానికి విశాఖ డిపిటిఒ స్పందించని కారణంగా మంగళవారం అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర కోశాదికారి పివివి.మోహన్ మాట్లాడుతూ గాంధేయ మార్గంలో కార్మికులు చేస్తున్న ఉద్యమం ఊరకేపోదన్నారు.

CHANGE OF NAME

I, **NIDADAVOLU TRINADH** (Old Name) S/o. Nidadavolu Krishnamma, D.No.1-7, Pallapu Ramalayam Veedhi, Peravali Mandalam, Mukkamala, East Godavari. I have changed my name as **NIDADAVOLU TRINADHULU** (New Name). Hereafter my name is known as **NIDADAVOLU TRINADHULU** (New Name).

IN THE HONOURABLE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE : ANKAPALLE
E.P. No. 33 / 2023 in O.S.No. 234 / 2015

Between:
Pedisetty Venkata Satya Rao ... Plaintiff / DHR
And:
Buddaraju Sanyasi Raju ... Defendant / JDR

నోటీసు నిమిత్తం ప్రకటన

JDR: Buddaraju Sanyasi Raju, S/o. Late Rama Murthy Raju, D.No. 1-24, Bharanikam, Parawada Mandal.

పై నెంబరు దావా Decree బాకీ వసూలు నిమిత్తం పై నెంబరు అమలు గ్రంథంను దాఖలు చేసి అందుమో మీ తాలుకు "అటాచ్‌మెంట్" కాబడిన పిటిషన్ షెడ్యూలు దాఖలా ఆస్థిని వేలం వేయించవలసినదిగా కోరుతూ దాఖలు చేయగా సదరు అమలు గ్రంథం Order-21, Rule-22 of C.P.C. Notice నిమిత్తం **తే:13-02-2024దీకి** వాయిదా అయియున్నందున వాయిదా రోజు ఉదయం 10-30 ని॥లకు పై కోర్టు వారు యెదుటను మీరు స్వయంగా గాని లేదా అడ్వకేటు గారి ద్వారా గాని హాజరుఅయి మీకు గల అభ్యంతరములు తెలియపరుచుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు శ్రీ కోర్టు వారు తీర్పు చెప్పడముగునని యిందు మూలంగా తెలియజేయడమైనది.

Anakapalle
Dt. 5-2-2024

P.V.RAMANA RAO
Advocate, 4th Floor, Tirumala Apartments, Anakapalle - 531001

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE, AT VIZIANAGARAM.
O.S. 245/2005 :: I.A. 747/2022 :: I.A. 671/2023
I.A. 672/2023 :: I.A. 673/2023

Between:
Ravada Demullu (Died) and others .....Petitioners/ Plaintiffs
And:
Smt. Ravada Challamma (Died) and others ....Respondents/ Defendants
To
R-13: Smt. Muvvala Lakshmi, W/o Krishna, Teachers Layout, Sujatha Nagar, Visakhapatnam.

NOTICE.

Take notice that the petitioners filed the above petitions to add the L.RS., of the deceased 9th respondent along with a petition under Sec. 5 of Limitation Act and also to set aside the abatement of the petition in I.A. 671/2023, I.A. 672/2023 and I.A. 673/2023 in I.A. 747/2022 in O.S. 245/2005 and the said petitions stands posted to 29-02-2024 for notice to you. If you got any objection in the above petitions you can appear in person or through an advocate and file your objections if any on **29-02-2024 at 10-30 A.M** in the above Court.

L.SATYANARAYANA.
Advocate for the Plaintiffs
Vizianagaram

నేడు గీతం వైద్య శిబిరం

ప్రజాశక్తి -తగరపువలస : గీతం ఆసుపత్రి ఆధ్వర్యాన చిట్టివలస బంతాట మైదానంలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు జివిఎంసి ఒకటో వార్డు టిడిపి నాయకులు పిట్టా సురేష్ తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జరుగనున్న వైద్య శిబిరంలో సాధారణ పరీక్షలు, చిన్న పిల్లలకు, నేత్ర, చెవి, ముక్కు, గొంతు, నరాలు, రక్తపోటు, మధుమేహం, చర్మ వ్యాధులకు నిపుణులైన వైద్యులు పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని వివరించారు. చిట్టివలస, కొత్తపేట, కొండపేట, బాలాజీనగర్ తదితర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

నేడు జగనన్న సురక్ష

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి నాలుగో వార్డు జెవి అగ్రహారం సచివాలయం ప్రాంగణంలో బుధవారం ఉదయం 9నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించనున్నట్లు జెడ్పీ జి.శైలజవల్లి తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

54 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం టి.నగరపాలెం పంచాయతీ టి.గొల్లలపాలెం ఎంపి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం 54 మంది విద్యార్థులకు తాళ్లవలస పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఎంబి మల్లికార్జునరావు వైద్య పరీక్షలు జరిపారు. ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. దివీస్ ఆధ్వర్యాన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొ ట్నూరు చాయా గౌతమి, ఎంపిటిసి సభ్యులు వల్లి నీలిమ, సంస్థ సిఎస్ఆర్ మేనేజర్ డి.సురేష్‌కుమార్, ప్రతినిధులు ఎ.శ్రీనివాస్, పి.శేఖర్‌బాబు, కె.నరసింహ, వైసిపి నాయకులు చంద్రశేఖర్, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులతో కరస్పాండెంట్

కరాటేలో విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : అక్కయ్యపాలెం పోర్టు స్టేడియంలో ఈ నెల 3, 4 తేదీల్లో జరిగిన 7వ అంతర్జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో స్థానిక సన్‌స్కూల్ 5 వ తరగతి విద్యార్థి బి.కోమలి కరాటే కుమిటిలో స్వర్ణ, సిల్వర్ పతకాలు, 2వ తరగతి విద్యార్థి జి.యువన్ స్వర్ణ, సిల్వర్ పతకాలు సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ కె.శ్రీనివాసరావు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను, కోచ్ రెమోను మంగళవారం స్కూల్‌లో అభినందించారు.

టైలర్ల సమస్యలపై అచ్చెన్నాయుడుకు వినతి

ప్రజాశక్తి -తగరపువలస : టైలర్ల సమస్యలపై టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడుకు ఎపి టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కోనేరు వెంకటేశ్వరరావు, కత్తి నాగేశ్వరరావు, కోశాధికారి కనకల ఈశ్వరరావు, విశాఖ జిల్లా అధ్యక్షులు గిడుతూరి శ్రీనివాసరావు మంగళవారం వినతి పత్రం అందజేశారు. రాబోయే టిడిపి, జనసేన ప్రభుత్వంలో టైలర్ల సమస్యలను పరిష్కరిస్తామని అచ్చెన్నాయుడు హామీ ఇచ్చినట్లు ఫెడరేషన్ ప్రతినిధులు తెలిపారు.

ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకుంటాం

దీక్షలో కూర్చున్న స్టీల్‌ప్లాంట్ కార్మికులు

ప్రజాశక్తి-ఉక్కునగరం : ఎన్నో పోరాటాలు, ఉద్యమాలతో ఏర్పాటైన విశాఖ ఉక్కును కాపాడుకుంటామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు స్పష్టంచేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెంలో చేపట్టిన దీక్షలు మంగళవారం నాటికి 1090వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో స్టీల్‌ప్లాంట్ ఎంఎంఎస్ఎం, ఎస్‌టిఎం విభాగాల కార్మికులు కూర్చున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ఉక్కు కర్మాగారం ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా మూడేళ్లుగా దీక్షలు చేస్తున్నా కేంద్రప్రభుత్వంలో చలనం లేదన్నారు. ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ దీక్షల్లో కార్మిక నేతలు డి.దేముడు, జి.ఆనంద్, ఎంకెవి.రాజేశ్వరరావు, డి.రమేష్, వర్మ, డిసి హెచ్.వెంకటేశ్వరరావు, యు.వెంకటేశ్వర్లు, జివి.రమణారావు, పివి.సాగర్, నమ్మి సింహాద్రి, వి.కృష్ణంనాయుడు, సిహెచ్.సత్యంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజుకు పెన్షనర్ల దీక్షలు

దీక్షలో కూర్చున్న జింక్ స్మెల్టర్ పెన్షనర్లు

ప్రజాశక్తి -కరాస : ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన మర్రిపాలెంలోని పిఎఫ్ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే దీక్షలు మంగళవారం నాటికి రెండో రోజుకు చేరుకున్నాయి. రెండో రోజు దీక్షల్లో జింక్ స్మెల్టర్ పెన్షనర్లు కూర్చున్నారు. ఈ దీక్షలనుద్దేశించి సంఘం సీనియర్ నాయకులు ఎస్.కనకేశ్వరరావు మాట్లాడుతూ, 14 సంవత్సరాల నుంచి ఇపిఎఫ్ 95 పెన్షనర్లు అలుపెరగని పోరాటం చేస్తున్నా కేంద్ర ప్రభుత్వానికి పట్టడంలేదన్నారు. ఇప్పటికి 30 లక్షలు మందికి వెయ్యి రూపాయల లోపు పెన్షన్ వస్తుందని, దీనికి తోడు ఆరోగ్య సమస్యలు, అధిక ధరలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్ళు అవుతున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.హుస్సేన్, కెపి.కుమార్, శ్రీనివాస్‌మూర్తి, సూర్యప్రకాష్, ఎన్.రామలింగేశ్వర, బిటి.మూర్తి, టి.భాస్కరరావు, వెంకటేశ్వరరావు, రమణారావు తదితరులు పాల్గొన్నారు.

విమ్స్‌లో వైద్యుల భర్తీకి 9న ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - ఆరిలోవ : విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్ వైద్యుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ నోటిఫికేషన్ జారీ చేసిందని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు తెలిపారు. ఎటువంటి రాత పరీక్ష లేకుండా కేవలం ఉత్తీర్ణత శాతం, రూల్ ఆఫ్ రిజర్వేషన్ బట్టి ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న 19 వైద్య పోస్టులను ఈ నెల 9వ తేదీన ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన వైద్యులు నేరుగా హాజరు కావచ్చని పేర్కొన్నారు. స్పెషాలిటీ వైద్యులకు రూ.92 వేలు, సూపర్ స్పెషాలిటీ వైద్యులకు రూ.1.60 లక్షలు వేతనంతో కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేయనున్నట్లు వివరించారు. ఆసక్తి గల వైద్యులు హనుమంతవాక జంక్షన్ వద్ద ఉన్న విమ్స్‌లో నిర్వహించే ఇంటర్వ్యూకు 9వ తేదీన ఉదయం 10 గంటలకు హాజరుకావాలని కోరారు. ఉత్తీర్ణత పత్రాలతో పాటు మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ, పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు, ఆధార్ కార్డు తీసుకొని హాజరుకావాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు http://dme.ap.nic.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

ఖాళీల వివరాలు

అనస్తీషియా-5, న్యూరో సర్జరీ-1, న్యూరాలజీ-2, కార్డియాలజీ-1, సర్జికల్ ఆంకాలజీ-2, ఎమర్జెన్సీ మెడిసిన్-1, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ (మెడికల్)-3, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ-1, మెడికల్ ఆంకాలజీ-1, ప్లాస్టిక్ సర్జరీ-1, ఎండోక్రైనాలజీ-1, పల్మనాలజీ-1 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఘనంగా అంజనా స్కూలు వార్షికోత్సవం

ప్రజాశక్తి - ఆరిలోవ : ఆరిలోవ దుర్గాలమ్మ గుడి వద్ద గల శ్రీ అంజనా స్కూలు 10వ వార్షికోత్సవాన్ని ముద్దిలపాలెంలోని కళాభారతి ఆడిటోరియంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలన్నారు. విద్యార్థి దశ నుంచే అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు తగిన ప్రణాళిక వేసుకోవాలని చెప్పారు. గత పదేళ్లుగా ఆరిలోవ ప్రాంతంలో సాధారణ ప్రజలకు నాణ్యతతో కూడిన విద్యను అందిస్తున్న అంజనా స్కూలు యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులకు పలు సూచనలు, సలహాలను ప్రత్యేక అతిథులు డాక్టర్ వరప్రసాద్, భాస్కర్, షణ్ముక్ అందించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూలు ప్రిన్సిపల్ ఎన్.గణేష్, ఎన్.రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

నేరాలు ఘోరాలు

అసభ్యకరంగా ప్రవర్తించిన యువకుడు అరెస్టు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన యువకుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ భీమరాజు తెలిపారు. మండలంలోని అమలాపురం గ్రామానికి చెందిన బాలికపై అదే గ్రామానికి చెందిన వరుసకు అన్నయ్య అయ్యే యువకుడు, బాలికను బైక్‌పై ఎక్కించుకుని తీసుకెళ్లి, అప్పన్నపాలెం చెరుకు తోటలో అసభ్యకరంగా ప్రవర్తించాడు. వేములపూడి గ్రామం నుంచి అమలాపురం వెళ్లేందుకు రోడ్డుపై బాలిక ఎదురుచూస్తుండగా బైక్ ఎక్కించుకుని తీసుకెళ్లి, అప్పన్నపాలెం గ్రామ సమీపంలో చెరుకు తోట వద్ద దుశ్చర్యకు పాల్పడ్డాడు. దీనిపై బాలిక తన తల్లిదండ్రులకు తెలియజేయగా, వారు స్థానిక రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ భీమరాజు తెలిపారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - రావికమతం : మండలంలోని గుమ్మల్లపాడు గ్రామానికి చెందిన పారుపల్లి కనకం (55) అనే వ్యక్తి పురుగుల మందులు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కనకం, మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. షెడ్‌లో నోటి వెంట నురగలు కక్కుతూ అపస్మారక స్థితిలో ఉన్న కనకంను, కుటుంబసభ్యులు హుటాహుటిన నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి 104 వాహనం ద్వారా తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఘటనపై రావికమతం ఎస్ఐ ధనంజయ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ శైలజ

గ్రామాల్లో ఎంపిడిఒ పర్యటన

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని రెడ్డిపల్లి, తునివలస, నేరెళ్లవలస గ్రామ పంచాయతీల్లో మంగళవారం ఎంపిడిఒ బి.శైలజ పర్యటించారు. ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్, కుల గణన, ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ, ఆరోగ్య యాప్ లాగిన్ తదితరాలపై గ్రామ కార్యదర్శులతోనూ, సచివాలయ సిబ్బందితో, ఆయా గ్రామాల వాలంటరీలతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించారు. తునివలసలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

ప్రజాశక్తి - ఆరిలోవ : అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన కొనసాగుతోందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. జివిఎంసి 11, 12 వార్డుల పరిధిలో ఉన్న సూర్యతేజనగర్, శ్రీకాంత్‌నగర్‌లో సుమారు రూ.5.6 కోట్లతో నిర్మించిన బ్రిడ్జి, రోడ్డు విస్తరణ, ఫుట్‌పాత్‌లు, డ్రెయినేజీ, సెంటర్ మీడియన్, అధునాతన విద్యుత్ దీపాలను ఎంపీ ఎంవివి సత్యనారాయణ, కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్‌తో కలిసి మంగళవారం మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ, విశాఖ నగరాభివృద్ధికి వైఎస్ఆర్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఎంపీ ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ, ఆరిలోవ ప్రాంత అభివృద్ధికి, ఇక్కడ ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ మాట్లాడుతూ, వార్డు అభివృద్ధికి మేయర్, ఎంపీ తోడ్పాటునందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా వైల్డ్ లైఫ్ వార్డెన్ సత్తి మందారెడ్డి, తూర్పు యువజన విభాగం వైసిపి అధ్యక్షులు బోని శ్రీనివాసరావు, చొక్కర శేఖర్, కన్నేటి సుబ్బారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు ఇజ్జాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అయోధ్యరామ్

ఎన్‌జెసిఎస్‌లో కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలి

ప్రజాశక్తి -గాజువాక : ఢిల్లీలో ఈ నెల 8వ తేదీన జరుగనున్న కాంట్రాక్టు కార్మికుల సబ్ కమిటీలో వేతనాలు పెంపు నిర్ణయం చేయాలని స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు లేబర్ యూనియన్ (సిఐటియు) మాజీ గౌరవాధ్యక్షులు జె.అయోధ్యరామ్ ఉక్కు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. పెదగంట్యాడ సిడబ్ల్యుసిలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2014లో రూ.1100 పెంచిన యాజమాన్యం 2024లో కేవలం రూ.700 పెంచుతామనడం దుర్మార్గమన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఉక్కు పరిరక్షణకు కాంట్రాక్టు కార్మికులు కూడా కలిసి రావాలని కోరారు. ఈ సమావేశంలో 78వ వార్డు సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, నాయకులు ఒవి.రావు, నమ్మి రమణ, జి.శ్రీనివాసరావు, కెపి.సుబ్రహ్మణ్యం, వరహాలు, యు.సోమేష్, డి.పాండే, కె.సత్యవతి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ ధర్నాకు తరలిన ఉక్కు కార్మికులు

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా న్యూఢిల్లీలో ఈ నెల 7, 8 తేదీలలో నిర్వహించే ధర్నాకు ఉక్కు కార్మికవర్గం తరలి వెళ్లింది. దువ్వాడ రైల్వేస్టేషన్‌లో మంగళవారం స్టీల్ ఎఐటియుసి అధ్యక్షుడు కెఎస్ఎన్.రావు జెండా ఊపి ప్రారంభించారు. ఢిల్లీకి బయలు దేరిన వారిలో ఎఐటియుసి నాయకులు కె.రాజబాబు, చీకటి శ్రీనివాస్, అట్లూరి శివరామకృష్ణ, నాగబాబు, మహాలక్ష్మినాయుడు, బిఎం.నాయుడు, రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన వస్త్రాలను అందిస్తున్న కెకె.రాజు

పోలింగ్ బూత్ ఏజెంట్లతో సమావేశం

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో 14, 48 వార్డులకు సంబంధించిన పోలింగ్ బూత్ ఏజెంట్లు, ముఖ్య నాయకులతో నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అనంతరం పార్టీ శ్రేణులకు, సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు పండుగ సందర్భంగా నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. సీతమ్మధారలోని తమిళ్ కల్యాణ మండపంలో 14వార్డు కార్పొరేటర్ కె.అనిల్‌కుమార్ రాజు ఆధ్వర్యాన, 48వార్డు పరిధి న్యూ శ్రీనివాసనగర్ కమ్యూనిటీ హాల్లో వార్డు వైసిపి ఇన్‌ఛార్జి నీలి రవి ఆధ్వర్యాన వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జివి.రమణి, మురళీకృష్ణారెడ్డి, వసంతల అప్పారావు, బల్లా శ్రీను, కర్రి రామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 46వ వార్డు పరిధి తాటిచెట్లపాలెం బస్ స్టాప్ నుంచి శాంతినగర్, కైలాసపురం రోడ్డు 48బస్ స్టాప్ వరకు రూ.2.75 కోట్లతో బిటి రోడ్లు విస్తరణ, డ్రెయినేజీలు, ఫుట్‌పాత్‌ల నిర్మాణం కోసం డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ సమక్షంలో ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, డిఇ భరణి, ఎఇ ఉమామహేష్, బి.గోవింద్, కె.చిన్నా, దూది నర్సింగరావు, ఎన్.కృష్ణ, దుర్గాభవాని, కె.ఈశ్వరరావు, కె.లావణ్య, సీతయ్యరెడ్డి, నారాయణరెడ్డి, అప్పలరెడ్డి, ఎంవి.రమణ, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో తగ్గని గ్రూపుల పోరు

ప్రజాశక్తి -గాజువాక : గాజువాక నియోజవర్గం వైసిపిలో గ్రూపుల పోరు క్రమంగా పెరుగుతుంది తప్ప తగ్గే అవకాశాలు కనిపించడం లేదు. నాలుగు రోజులు క్రితం లంక గ్రౌండ్‌లో జరిగిన డ్వాక్రా సంఘాల సమావేశంలో వైవి సుబ్బారెడ్డి గాజువాక అసెంబ్లీ సీటు ఉరుకూటి రామచంద్రరావుకు కేటాయించామని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. దీంతో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అదే రోజు రాత్రి వారి సొంత కల్యాణ మండపంలో సమావేశం ఏర్పాటుచేసి కేడర్ మొత్తాన్ని పిలిచారు. తిప్పల దేవన్‌రెడ్డికి సీటు ఇవ్వాలని పార్టీ అధిష్టానంపై ఒత్తిడి తేవాలని కోరారు. దానిలో భాగంగానే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలవడానికి సోమవారం రాత్రి గాజువాక వైసిపి కార్పొరేటర్లు, ముఖ్య నాయకులతో కలిసి కార్లపై విజయవాడ పయనమయ్యారు. ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కోసం మంగళవారం కూడా వారంతా విజయవాడలోనే

ఉరుకూటి చందు

ఎమ్మెల్యే నాగిరెడ్డి

ఉన్నారు. వీరితో పాటు తిప్పల దేవన్‌రెడ్డి కూడా ఉన్నారు. ముఖ్యమంత్రిని కలిసి తమకే సీటు ఇవ్వాలని కోరడానికి వెళ్లారు. మంత్రి బొత్స సత్తిబాబు సతీమణి ఝాన్సీ విశాఖ ఎంపీగా పోటీ చేయనున్నారు. ఈ నేపథ్యంలో గాజువాకలో సిట్టింగ్ ఎమ్మెల్యే నాగిరెడ్డి సహకారం కోసం బొత్స సత్యనారాయణ మాట్లాడారు. వారిద్దరి మధ్య ఎయిర్‌పోర్టులో జరిగిన సంభాషణలో తన కుమారుడికి సీట్ ఇవ్వకపోతే బొత్స ఝాన్సీ ఎంపీగా గెలవడం కష్టమని చెప్పినట్లు ఎమ్మెల్యే స్వయంగా తెలియజేశారు. ఇప్పుడున్న కార్పొరేటర్ ఉరుకూటి రామచంద్రరావుయాదవ్ గాజువాక నియోజకవర్గంలో గెలవలేరని బొత్స సత్యనారాయణతో చెప్పినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దేవన్‌రెడ్డికే సీటు వస్తుందని నాగిరెడ్డి అనుకూల వ్యక్తులు ప్రచారం చేస్తున్నారు. పార్టీ అధిష్టానం మాత్రం నాగిరెడ్డి చెప్పిన మాటలను పెద్దగా పట్టించుకోలేదని, చందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఏదేమైనప్పటికీ ప్రస్తుతం గాజువాకలో వైసిపి రెండు గ్రూపులుగా చీలిపోయి ఉంది. రామచంద్ర యాదవ్‌కు టికెట్ ఇస్తే ఎన్నికల్లో సహకరించరని నాగిరెడ్డి గ్రూపు బహిరంగనే చెబుతోంది. దేవన్‌రెడ్డి కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఫొటోను కూడా తొలగించారు.

కార్మికుల్లో భయాందోళన కల్పించే చర్యలు ఆపాలి

స్టీల్‌ప్లాంట్ వర్క్స్ సిజిఎం సోప్తికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఉక్కునగరం : కార్మికులలో భయాందోళనలను సృష్టిస్తున్న చర్యలను యాజమాన్యం తక్షణం ఆపాలని స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి.దాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్టీల్ సిఐటియు, మిత్రపక్షాల ఆధ్వర్యాన ప్లాంట్‌లోని ఈడీ (వర్క్స్) కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం సిజిఎం (వర్క్స్) సోప్తికి వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నానుద్దేశించి వైటి.దాస్ మాట్లాడుతూ, స్టీల్ యాజమాన్యం రోజుకొక సర్కులర్ ద్వారా కార్మికులలో భయాందోళన సృష్టిస్తూ స్టీల్ ఉత్పత్తికి అంతరాయం కలిగించే చర్యలు చేపడుతోందని విమర్శించారు. కార్మిక సమస్యలను పక్కదోవ పట్టించే విధంగా నేడు బయోమెట్రిక్ విధానంతో గందరగోళంలోకి నెడుతోందన్నారు. దీనిని తక్షణం విరమించుకుని కార్మిక సమస్యలపై చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

స్టీల్ సిఐటియు వర్కింగ్ ప్రెసిడెంట్ పి.శ్రీనివాసరాజు, అదనపు ప్రధాన కార్యదర్శి బి.అప్పారావు, మిత్రపక్షాల నాయకులు డివి.రమణారెడ్డి, సిహెచ్.సన్యాసిరావు, కె.ప్రకాష్ మాట్లాడుతూ, ప్లాంట్‌లో స్టీల్ కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా యాజమాన్యం ఏకపక్ష నిర్ణయాలు చేస్తోందని విమర్శించారు. స్టీల్ యాజమాన్యం కార్మికులను గందరగోళానికి గురిచేస్తుంటే గుర్తింపు యూనియన్ వాటికి ఆద్యం పోస్తున్నట్టుగా ప్రకటనలు చేస్తోందన్నారు. గుర్తింపు యూనియన్ స్పష్టమైన వైఖరితో యాజమాన్యంపై పోరాటానికి పిలుపునిస్తే వారి వెనుక పోరాటానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. యాజమాన్యం ఇదే వైఖరిని కొనసాగిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. దీనిపై స్పందించిన సోప్తి ఈ విషయాన్ని ఉన్నత యాజమాన్యం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ ధర్నాలో స్టీల్ సిఐటియు ప్రతినిధులు కృష్ణమూర్తి, మహేష్, శ్రీనివాస్, బాలశౌరి, మొహిద్దీన్, పూర్ణచంద్రరావు, వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు, కార్మికులు పాల్గొన్నారు.

పార్కు నిర్మాణ పనులు పూర్తిచేయండి

జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ

ప్రజాశక్తి-వేపగుంట : ప్రజలకు ఆహ్లాదం కలిగించే పార్కుల అభివృద్ధి పనులను త్వరతిగతిన పూర్తిచేయాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. 97వ వార్డు పరిధి రత్నగిరినగర్‌లో అభివృద్ధి చేస్తున్న థీమ్ పార్కును మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజలకు ఆహ్లాదం కోసం నగరంలో పలు పార్కులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రత్నగిరినగర్ థీమ్ పార్కు పనులు మందకొడిగా సాగడంపై సంబంధిత కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పనులు త్వరతిగతిన పూర్తి చేసి ఈ నెల 28వ తేదీ నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. పార్కులో ఆకర్షణీయమైన విద్యుత్ దీపాలు, పచ్చదనం, పెయింటింగ్, ఫౌంటెన్ తదితర పనులు వెంటనే పూర్తయ్యేలా చూడాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జివిఎంసి పర్యవేక్షక ఇంజినీర్ రామ్మోహన్‌రావు, ఎడిహెచ్

పార్కును పరిశీలించి సూచనలిస్తున్న సాయికాంత్‌వర్మ

చక్రవర్తి, జోనల్ కమిషనర్ హైమావతి, ఎసిపి వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహక ఇంజినీరు రమణ, ఎఇ సురేష్ పాల్గొన్నారు.

నిధులు మంజూరుకు వినతి

ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ముత్తంశెట్టి

ప్రజాశక్తి -భీమునిపట్నం : నియోజకవర్గంలో ఎన్‌ఆర్‌ఇజిఎస్ కింద ఇప్పటికే ప్రారంభమైన బిటి రోడ్ల నిర్మాణం పూర్తి చేసేందుకు రూ.15 కోట్లు మంజూరు చేయాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల వైసిపి కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డితో కలిసి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అమరావతిలో వినతిపత్రం అందజేశారు. భీమిలి మండలం టి.నగర పాలెం, తాళ్లవలస, లక్ష్మీపురం, మజ్జివలస, తాటితూరు గ్రామాల జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు కేటాయించిన స్థలాలు దూరంగా ఉన్నందున లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారని అందుబాటులో స్థలాలు కేటాయించాలని కోరారు.

నేడు 'ఆదర్శ్'లో జాబ్ మేళా

ప్రజాశక్తి-పెందుర్తి : స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 7వ తేదీన ఉదయం 9.30 గంటలకు మెగా జాబ్ మేళా ప్రారంభమవుతుందని కళాశాల ప్రిన్సిపల్ ఎన్ఇ.ఫ్లోరా తెలియజేశారు. ఈ జాబ్ మేళాలో ఐసిఐసిఐ బ్యాంక్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తుందని తెలిపారు. బిఎస్‌సి, బిసిఎ, బికాం, బిబిఎ ఉత్తీర్ణులైనవారు, డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న వారు కూడా అర్హులేనని పేర్కొన్నారు. ఎంపికైన వారికి ఏడాదికి జీతం రూ.2.6 లక్షల నుంచి రూ.3 లక్షలు ఉంటుందని తెలిపారు. ఏపీ, తెలంగాణలో ఎక్కడైనా నియమించే అవకాశముందని వివరించారు. 25 సంవత్సరాల లోపు గల స్త్రీ, పురుషులు హాజరుకావాలని పేర్కొన్నారు. ఏ కళాశాలకు చెందిన వారైనా హాజరుకావచ్చని తెలిపారు. ఈ జాబ్ మేళాకు వచ్చేవారు ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్ ఫొటోస్, సర్టిఫికెట్లు తీసుకుని స్థానిక ఆదర్శ్ కళాశాల డీజీ సెమినార్ హాల్‌కు హాజరుకవాలని కోరారు.

ఫిల్మ్ ఫెస్టివల్ ప్రారంభం

ప్రజాశక్తి-సీతమ్మధార : తెలుగు తొలి టాకీ సినిమా భక్త ప్రహ్లాద 1932 ఫిబ్రవరి 6న విడుదలై 92 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యాన మూడు రోజుల పాటు నిర్వహించే తెలుగు సినిమా ఫిల్మ్ ఫెస్టివల్‌రె మంగళవారం విశాఖ పౌర గ్రంథాలయంలో లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఆచార్య ఎన్‌విఎన్ దుర్గాప్రసాదరావు ప్రారంభించారు. భక్త ప్రహ్లాద చిత్ర దర్శకులు హెచ్ఎమ్.రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మానవ విలువలను స్పృశించే సినిమాలను ప్రజలకు చేరువ కావడానికి వైజాగ్ ఫిల్మ్ సొసైటీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. వైజాగ్ ఫిలిం సొసైటీ కార్యదర్శి నరవ ప్రకాశరావు మాట్లాడుతూ, నిజానికి ఈ ఉత్సవం సినిమా పరిశ్రమ జరుపుకోవాలన్నారు. కానీ వారు జరపక పోవడం విచారకరమన్నారు. ప్రారంభ సినిమాగా 1955లో విడుదలై సంచలనం సృష్టించిన బంగారుపాప చిత్రాన్ని ప్రదర్శించారు. 7వ తేదీన జయభేరి (1959), 8న బలగం (2023) చిత్రాలను సాయంత్రం 6 గంటలకు పౌర గ్రంథాలయంలో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. చిత్ర ప్రదర్శన అనంతరం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో చిన్నారావు, డాక్టర్ బాబ్జి, హుస్సేన్, ఛాట్ల బాబూరావురెడ్డి, ఉషారాణి, అర్చన, కృష్ణారావు, ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

'ఓట్ ఫర్ ఒపిఎస్' పోస్టర్ ఆవిష్కరణ

తిమ్మరాజుపేటలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నేతలు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి -మునగపాక

మండలంలోని తిమ్మరాజుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఓట్ ఫర్ ఒపిఎస్ వాల్ పోస్టర్‌ను మండళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల అధ్యక్షురాలు మారా, రాష్ట్ర కౌన్సిలర్ మారిశెట్టి వెంకట అప్పారావు మాట్లాడుతూ ఓపిఎస్‌ను పునరుద్ధించే వారికే రాబోయే ఎన్నికలలో ఉద్యోగ ఉపాధ్యాయుల మద్దతు ఉంటుందని, అన్ని పార్టీలు తమ వైఖరిని మేనిఫెస్టోలో తెలియజేయాలని కోరారు. ఓపిఎస్ పునరుద్ధరణ జరిగే వరకు యుటిఎఫ్ పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జిఎస్ ప్రకాష్, తులసి, లక్కుంనాయుడు, సుబ్రహ్మణ్యం, కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

కశింకోట : సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీమ్ ను అమలు చేసే వారికి ఓటేయాలని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన ప్రచార కార్యక్రమంలో భాగంగా కసింకోట మండలం కొత్తపల్లి ఉన్నత పాఠశాల మంగళవారం భోజనం విరామంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం టివిఆర్ పద్మాకర్ మాట్లాడుతూ అనేక సమస్యలతో కూడి ఉన్న సిపిఎస్‌ను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ నాయకులు జికెఆర్.స్వామి, ఉపాధ్యాయులు కర్రి లక్ష్మణరావు, డిఎస్ మల్లేశ్వరరావు, మల్లారెడ్డి శంకర ప్రసాద్, వనజ, శేషు కుమారి, మణి కుమారి, శ్రీనివాస్, సంతోష్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

కశింకోట మండలంలో..

నర్సింగబిల్లిలో...

ఓట్ ఫర్ ఒపిఎస్ వాల్ పోస్టరును మండలంలోని నర్సింగిపల్లి ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం బి సునీత ఆవిష్కరించారు. యుటిఎఫ్ కసింకోట శాఖ అధ్యక్షులు వి శివప్రసాద్, సీనియర్ నాయకురాలు టిఎస్‌విఎస్‌ఎల్ అలివేలు, గీత తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల : సిపిఎస్, జిపిఎస్ రెండిటినీ రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తానని సంపూర్ణ భరోసా ఇచ్చిన రాజకీయ పార్టీలకే రానున్న ఎన్నికల్లో ఓటు వేస్తామని యుటిఎఫ్ నేతలు వెల్లడించారు. మంగళవారం మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద యుటిఎఫ్ నాయకులు జవ్వాది నర్సింగరావు ఆధ్వర్యంలో ఓట్ ఫర్ ఒపిఎస్ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఓట్ ఫర్ ఒపిఎస్ అంటూ నినాదాలు చేశారు కార్యక్రమములో యుటిఎఫ్ సంఘ నాయకులు ప్రసాదు, జి శ్రీను, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ప్రిన్సిపల్, సిఇఒ

కరాటే పోటీల్లో సంస్కృతి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పరవాడ : విశాఖపట్నం రాజీవగాంధీ ఇండోర్ పోర్టు స్టేడియంలో ఈ నెల 3, 4 తేదీల్లో జరిగిన 7వ ఆహ్వాన అంతర్జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో పరవాడ సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఈ పాఠశాల 5వ తరగతి విద్యార్థి ఆషాన్ బిజిలీ వెండి పతకం, 7, 9 తరగతులు చదువుతున్న అష్మాన్ గుప్తా, యువరాజ్ సింగ్‌లు కాంస్య పతకాలు సాధించినట్లు పాఠశాల స్పోర్ట్స్ డైరెక్టర్ జి. మధుబాబు మంగళవారం తెలిపారు. ఈ క్రీడాకారులను, కోచ్ రోహిత్‌ను ప్రిన్సిపాల్ ఎన్.సీతాలక్ష్మి, సీఈఓ కె.నిశాంత్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు మనీష్, బషీర్, రాజేష్ పాల్గొన్నారు.

కళా ప్రదర్శనలు ఇస్తున్న విద్యార్థులు

అలరించిన జెవివి కళాజాతా

ప్రజాశక్తి -అచ్యుతాపురం : జన విజ్ఞాన వేదిక (జెవివి) ఆధ్వర్యాన మంగళవారం రాత్రి అచ్యుతాపురం భవాని విద్యానికేతన్‌లో నిర్వహించిన కళా జాతా నిర్వహించారు. ఈ కళా జాతరలో సైన్సు, మూఢనమ్మకాలు తదితర అంశాలపై పలు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలను, విద్యార్థులను చైతన్యపరిచారు. ముఖ్య అతిథిగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కె.త్రిమూర్తులురెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా కార్యదర్శి కొలగాని వరప్రసాద్, ఉపాధ్యక్షులు మారిశెట్టి వెంకట అప్పారావు, కార్యదర్శి బొడ్డే రాంకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

గురుకులాల్లో 5వ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి- సబ్బవరం : డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలు/ కళాశాలల్లో 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సబ్బవరం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్‌వివి సత్యారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి జిల్లాలో 8 స్కూల్లో (బాలురు 3, బాలికలు 5) అడ్మిషన్లు జరుగుతున్నట్లు తెలిపారు. సబ్బవరం గురుకులంలో 5వ తరగతిలో 80 సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరం ఎంఈసి 40, సీఈసీ 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో నాలుగో తరగతి, పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు దీనికి అర్హులని తెలిపారు. అర్హతలు కలిగిన వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు పట్టుకొని దగ్గరలో ఉన్న ఇంటర్నెట్ సెంటర్ లేదా అంబేద్కర్ గురుకులంలో www.apbragcet.apcfss.in వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రాగిపిండి, బెల్లం సకాలంలో అందించండి

ప్రజాశక్తి - కశింకోట : మండలంలోని రామన్నపాలెం పాఠశాలకు రాగి పిండి, బెల్లం సకాలంలో అందలేదని, వెంటనే అందించాలని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ మంగళవారం అధికారులను కోరారు. డీలర్లను అడిగితే తమకు రాలేదని, జమాదులపాలెం డిపోలో ఉన్నాయని చెప్పడం వల్ల అక్కడకు వెళ్లి తెచ్చుకోవలసి వచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వం సకాలంలో ఇచ్చినా కిందస్థాయిలో సకాలంలో అందటం లేదని, ప్రతినెల ఎండిఎం సరకులు 1వ తేదీ నాటికి అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

ఎసిబి వలలో పంచాయతీ కార్యదర్శి

రూ.7 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ కనకబాబు

ప్రజాశక్తి -అనకాపల్లి

ఒక భవన కూలీ నుంచి ఏడు వేల రూపాయల లంచం తీసుకుంటూ గ్రామ పంచాయతీ కార్యదర్శి కె.కనక బాబు మంగళవారం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఎసిబి డిఎస్పి రమ్య అందించిన వివరాల ప్రకారం... అనకాపల్లి మండలం గొలగం గ్రామానికి చెందిన భవన కూలి తోట బాబ్జి తన తండ్రి మరణానంతరం ఆయన పేరుపై ఉన్న ఆస్తిని తన పేరుపై మార్చేందుకు గ్రామ కార్యదర్శి కనక బాబును ఆశ్రయించారు. దీంతో ఆయన పదివేల రూపాయలు డిమాండ్ చేశారు. దీంతో ఏడు వేల రూపాయలకు బేరం కుదుర్చుకున్నారు. ఆ మొత్తం ఇవ్వడం ఇష్టంలేని బాబ్జి ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో ఎసిబి అధికారుల ప్లాన్ ప్రకారం మంగళవారం ఏడు వేల రూపాయల నగదును పంచాయతీ కార్యదర్శి కనకబాబుకు బాబ్జి అందిస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. దీంతో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డి.ఎస్.పి రమ్య తెలిపారు. ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే తమకు ముందస్తుగా తెలియజేయాలని కోరారు.

పట్టుబడిన నగదుతో కనకబాబు

సమ్మె హామీలను తక్షణమే అమలు చేయాలని నిరసన

నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి-అనకాపల్లి : మున్సిపల్ కార్మికుల సమ్మె నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ మంగళవారం జీవిఎంసి అనకాపల్లి జోనల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు గంటా శ్రీరామ్ మాట్లాడుతూ సమ్మెలో ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాల పర్మినెంట్,ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ రిస్క్ అలవెన్స్, క్లాప్ డ్రైవర్లకు రూ. 18,500 జీతం తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు రుత్తల శంకర్రావు, యూనియన్ నాయకులు వై.ఏసు, ఓం శివ, వై.శివ కుమార్, బొమ్మల రాము, నిమ్మకాయ అజయ్, మంగళగిరి సంతోష్, శింగంపల్లి నూకరాజు, శివకుమార్ అనీల్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే జోనల్ కార్యాలయ పనులు ప్రారంభించాలి

ప్రజాశక్తి -అనకాపల్లి

సౌత్ కోస్టల్ రైల్వే జోన్ కార్యాలయ నిర్మాణానికి 52.50 ఎకరాల స్థలాన్ని అప్పగిస్తున్నందున త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టి ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బివి.సత్యవతి న్యూఢిల్లీలో రైల్వే బోర్డ్ చైర్మన్ జయ వర్మ సిన్హాని కోరారు. మంగళవారం ఆమెను కలసి పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని పలు రైల్వే పనులపై చర్చించారు. అనకాపల్లి నియోజకవర్గంలో సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నటువంటి సత్యనారాయణపురం రైల్వే అండర్ పాస్ నిర్మాణం, లంకెలపాలెం లెవెల్ క్రాసింగ్ రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ అనుమతులు ఇస్తూ, ఒక్కొక్క నిర్మాణానికి ఐదున్నర కోట్ల చొప్పున 11 కోట్ల బడ్జెట్ ఎస్టిమేట్‌ను ఇప్పటికే సౌత్ సెంట్రల్ జోనల్ అధికారులు డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేయడం పట్ల హర్షం తెలిపారు. ఈ పనులు వెంటనే ప్రారంభమయ్యేలాగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీనికి బోర్డ్ చైర్మన్ సానుకూలంగా స్పందించారని ఎంపీ సత్యవతి తెలిపారు.

జివిఎంసి జోనల్ కమిషనర్‌గా అయ్యప్పనాయుడు

ప్రజాశక్తి -అనకాపల్లి : జీవీఎంసీ అనకాపల్లి జోనల్ కమిషనర్‌గా ఒమ్మి అయ్యప్ప నాయుడు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన అమలాపురం మునిసిపల్ కమిషనర్‌గా పని చేసి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ జోనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న వెంకటరమణ రాజమండ్రి డిప్యూటీ కమిషనర్‌గా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా అయ్యప్ప నాయుడు మాట్లాడుతూ ప్రతినిధులు, ప్రజలు నాయకుల సహకారంతో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

అయ్యప్పనాయుడు

జగనన్న కాలనీలో మౌలిక వసతుల కల్పన

ప్రజాశక్తి- అచ్యుతాపురం : మండలంలోని వెదురువాడ జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పనకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జెడ్పిటిసి సభ్యుడు రాము చెప్పారు. వెదురువాడ జగనన్న కాలనీలో మంగళవారం ప్రజాప్రతినిధులు పర్యటించారు ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మంచినీరు, విద్యుత్, డ్రైనేజీ తదితర సదుపాయాలపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కోన బుజ్జి, కె విమలా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆసరా చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి- కశింకోట : కశింకోట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు అధ్యక్షతన మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆసరా చెక్కులను వైసిపి అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ మలసాల భరత్ కుమార్ తదితరులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ మండలంలో 1537 డ్వాక్రా సంఘాలకు, 15,805 గ్రూప్ సభ్యులకు రూ.13,27,38,000 ఆసరా చెక్కులను అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు, నాయకులు డాక్టర్ విష్ణు మూర్తి, దంతులూరి దిలీప్ కుమార్, పార్టీ మండల అధ్యక్షులు మలసాల కిషోర్, జడ్పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ మలసాల ధనమ్మ, సర్పంచ్ మంత్రి జయరజని, ఏరియా కో-ఆర్డినేటర్ ధర్మారావు, ఏపీఎం శ్రీనివాసరావు, మండల సమైక్య అధ్యక్షురాలు వేపాడ లక్ష్మి, గొంతిని శివబాబు, నీటిపల్లి దివాకర్ పాల్గొన్నారు.

బిఎల్‌ఒలతో తహశీల్దారు సమీక్షా సమావేశం

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని బూత్ లెవెల్ ఆఫీసర్ (బిఎల్‌ఒ)లతో స్థానిక తహశీల్దార్ జె. చలమయ్య మంగళవారం పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలకు గాను ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా లోపాలుంటే సర్దుబాటు చేస్తామని తెలిపారు. ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు ఉండేటట్లు తగు చర్యలు చేపడతామని చెప్పారు.

మాట్లాడుతున్న వ్యకాస నేత వెంకన్న

జీడి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి

జీడి పంటకు గిట్టుబాటు ధర కల్పించి, ఈ-క్రాప్ నమోదు చేయాలని కోరుతూ ఈనెల 8న గురువారం దేవరాపల్లి తహశీల్దార్ కార్యాలయంలో చెప్పకుండా రండి కార్యక్రమానికి మండలంలో జీడీ రైతులు, గిరిజనులు ఇంటికో మనిషి కదలి రావాలని ఎపి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు బిటి దొర, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని జీడీ రైతులతో మంగళవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ జీడీ పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు దళారీల చేతిలో దోపిడీకి గురై తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీడి పంటకు మద్దతు ధర ప్రకటించకపోవడం దారుణమన్నారు. దీనిని అవకాశంగా తీసుకొని వ్యాపారులు తమకు ఇష్టం వచ్చిన ధరకు రైతుల వద్ద కొనుగోలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ధర నిర్ణయంలో ఎటువంటి శాస్త్రీయత, పారదర్శకత లేదని తెలిపారు. ప్రభుత్వమే జీడి పంటకు గిట్టుబాటు ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

వాలంటీర్ల చర్యలను కనిపెట్టాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గ్రామ, వార్డు వాలంటీర్లను వైసిపి కార్యకర్తల్లా రానున్న ఎన్నికల కోసం పనిచేయాలని పిలుపునివ్వడం నీతి మాలిన చర్యలకు నిదర్శనమని తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు అన్నారు. వాలంటీర్ల చర్యలు టిడిపి కార్యకర్తలు ఒక కంట కనిపెట్టాలని సూచించారు. మరో పక్క ఎన్నికల కమిషన్ వాలంటీర్లను ఎన్నికల విధుల్లో పాల్గొనకూడదని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ వైసిపి ప్రభుత్వం జిల్లా అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి నూతన ఓటర్లను చేర్పించడం, ప్రతిపక్ష పార్టీల ఓట్లను తొలగించే విధంగా దరఖాస్తులు చేయడం, ఎన్నికల కమిషన్ పదేపదే చెప్పినప్పటికీ వాలంటీర్లు బరితెగించి వైసిపి పార్టీకి ఏకపక్షంగా పనిచేస్తున్నారని విమర్శించారు. వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పని చేసినట్లయితే వారిపై పోలీస్‌లకు ఫిర్యాదు చేయాలని కోరారు.

చంద్రబాబును కలిసిన వియ్యపు చిన్నా

ప్రజాశక్తి - పరవాడ : కె.కోటపాడు మండలం, గొండుపాలెంలో సోమవారం జరిగిన రా.. కదలి రా బహిరంగకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును ఆ పార్టీ మండల అధ్యక్షులు వియ్యపు చిన్నా మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు.

చంద్రబాబుతో చిన్నా

జనసేన ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ముఖ్య ప్రతినిధిగా సతీష్ కుమార్

ప్రజాశక్తి-అచ్యుతాపురం : జనసేన పార్టీ ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ముఖ్య ప్రతినిధిగా ఎలమంచిలి నియోజకవర్గానికి చెందిన సుందరపు వెంకట సతీష్ కుమార్‌ను పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నియమించారు. ఈ మేరకు పవన్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని సతీష్‌కుమార్ తీసుకున్నారు. ఆయన నియామకం పట్ల నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

పవన్ కల్యాణ్, నాగబాబుతో సతీష్‌కుమార్

రహదారి పునర్నిర్మాణ సమస్యపై

నేడు రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-అచ్యుతాపురం, మునగపాక

అచ్యుతాపురం- అనకాపల్లి రోడ్డు పునర్నిర్మాణ సమస్యలపై మునగపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సమావేశ మందిరంలో ఈ నెల 7న బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు రహదారి పునర్నిర్మాణ సాధన కమిటీ కన్వీనర్ కాండ్రేగుల రామ సదాశివరావు, సభ్యులు ఎస్.బ్రహ్మాజీ, ఆళ్ల మహేశ్వరరావు, ఆడారి మహేష్ తెలిపారు. ఈ మేరకు అచ్యుతాపురం మండలం హరిపాలెంలో రామసదాశివరావు, మునగపాకలో ఎస్.బ్రహ్మాజీ, ఆళ్ల మహేశ్వరరావు, ఆడారి మహేష్ మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. ఈ రహదారి పూర్తిగా శిథిలం కావడంతో అనేకమంది ప్రమాదాల బారిన పడి వైకల్యం చెందడంతో పాటు, పలువురు ప్రాణాలను సైతం పోగొట్టుకున్నారని తెలిపారు. దీనిపై ప్రజాసంఘాల నాయకులు, పెద్దలు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా వారు పట్టించుకోవడం లేదని వాపోయారు. యుద్ధప్రాతిపదికన నాణ్యత ప్రమాణాలతో కూడిన రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై అన్ని తరగతుల ప్రజలు, అన్ని రాజకీయ పార్టీల వారు అభిప్రాయాలు తెలియజేయడానికి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రహదారి పునర్నిర్మాణానికి సాధనకై సహకరించే వారందరూ సమయానికి వచ్చి తమ అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు.

మాట్లాడుతున్న ఆళ్ల మహేశ్వరరావు

చంద్రబాబు సభకు వచ్చిన కార్యకర్త మృతి

శ్రీను మృతదేహం

ప్రజాశక్తి- కె.కోటపాడు

మండలంలోని గొండుపాలెంలో సోమవారం జరిగిన రా.. కదలిరా చంద్రబాబు బహిరంగ సభకు వచ్చిన వ్యక్తి మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం... అనకాపల్లి దరి సుందరయ్యపేటకు చెందిన లారీ డ్రైవర్ బొద్దపు శ్రీను (35) సోమవారం నాటి చంద్రబాబు సభ చూడడానికి వచ్చారు. వేదికకు కొద్ది దూరంలో స్పృహ తప్పి పడిపోయాడు. అర్ధరాత్రి సమయంలో స్టేజి సామాన్లు తీస్తున్న సిబ్బంది శ్రీనును చూసి వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. అయితే వారు వచ్చే సమయానికే శ్రీను మృతి చెందినట్లు అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. దీనిపై కె.కోటపాడు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీను కుటుంబానికి అండగా ఉంటాం : పీలా

అనకాపల్లి : చంద్రబాబు బహిరంగ సభలో పాల్గొని ఎండదెబ్బతో సుందరయ్య పేట గ్రామ టీడీపీ కార్యకర్త శ్రీను మృతి చెందడం బాధాకరమని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవిందా సత్యనారాయణ అన్నారు. బాధపు శ్రీను భౌతిక కాయాన్ని మంగళవారం ఆయన సందర్శించి నివాళులు అర్పించారు. తక్షణ సహాయంగా రూ.10 వేలు అందజేశారు. మరో లక్ష రూపాయలు సహాయాన్ని తన సొంత నిధులను అందిస్తామన్నారు. శ్రీను విషయాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పార్టీ పరంగా కూడా ఆదుకునే ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు బర్నికాన బాబూరావు, సర్పంచ్ బాధపు తాతారావు, నంబారు శ్రీను, పచ్చికూర రాము, నారపిన్ని చంద్ర శేఖర్, పంచదార్ల సూరిబాబు, పల్లా అబ్బాయి నాయుడు, చందక నర్సింగరావు, వియ్యపు సింహచలం, ఒమ్మి సత్యనారాయణ, కరక రాజు, నాయుడు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా వెంకటరావు

ప్రజాశక్తి-చోడవరం

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా చోడవరంకు చెందిన గూనూరు వెంకట్రావు నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ తులసి రెడ్డి ప్రకటించారు. చోడవరం నియోజకవర్గం నుండి వెంకట్రావు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా గతంలో పోటీ చేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా, నియోజకవర్గం ఇన్‌చార్జిగా ఆయన వ్యవహరించారు. తనపై నమ్మకం ఉంచి పార్టీ అధిష్ఠానం అధికార ప్రతినిధిగా నియమించడం ఎంతో ఆనందంగా ఉందని, భవిష్యత్తులో షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చోడవరం నియోజకవర్గంలో బలోపేతం చేయడానికి చేయడానికి కృషి చేస్తానని చెప్పారు.

గూనూరు వెంకటరావు

తహశీల్దారు, ఎంపిడిఒకు వైస్ ఎంపిపి సత్కారం

ప్రజాశక్తి-సబ్బవరం

మండలానికి బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన మండల తహశీల్దారు జె చలమయ్య, ఎంపీడీవో రామ్మోహన్‌రావులను వైస్ ఎంపీపీ-2 చొక్కాకుల గోవింద్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చాలు ఇచ్చి దుశ్శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏవో షేక్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

సత్కరిస్తున్న వైస్ ఎంపిపి చొక్కాకుల గోవింద

ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : మండలంలోని కందిపూడి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ బీపీ, షుగర్, కంటి, ఆర్థోపెడిక్, రోగాలకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన విడత కార్యక్రమంలో భాగంగా మంగళవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని రోగులకు వారికి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొప్పాక గణేష్ , ఎంపీటీసీ సీత సన్యాసినాయుడు, ఎంపీడీవో టిఎస్.వెంకటాచార్య, వైద్యాధికారి వెంకటకృష్ణ, పంచాయతీ విస్తరణాధికారి విజయలక్ష్మి పాల్గొన్నారు.

అనకాపల్లి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్షాను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీ ఐడబ్ల్యూ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు సూచించారు. మండలంలోని తుమ్మపాల గ్రామంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష - 2 ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపి ఓ శశికళ, డిప్యూటీ మెడికల్ ఆఫీసర్, సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు, వైస్ ఎంపీపీ విల్లూరి చంద్ర శేఖర్ ,ఎంపిటీసీలు పంచదార్ల కన్నారావు, వడ్డాది అశోక్ భారతి పాల్గొన్నారు.

మాకవరపాలెం: మండలంలోని తూటిపాలలో మంగళవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. మామిడిపాలెం, అడిగర్ల పాలెం, పోతలూరు గ్రామాల నుంచి వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు.కార్యక్రమంలో వైద్యాధికారి చరణ్, సర్పంచులు గవిరెడ్డి ప్రసాద్, రమణ, పాల్గొన్నారు.

మాడుగులలో రైతును నిలబెట్టినా టిడిపి గెలుస్తుంది

సమావేశంలో పాల్గొన్న పివిజి.కుమార్, గవిరెడ్డి రామానాయుడు

ప్రజాశక్తి-దేవరాపల్లి

మాడుగుల నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుపై పోటీ చేయడానికి చంద్రబాబు, లోకేష్ అవసరం లేదని, రానున్న ఎన్నికల్లో సామాన్య రైతును నిలబెట్టినా మెజార్టీతో తెలుగుదేశం పార్టీ గెలుస్తుందని ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పివిజి.కుమార్, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అన్నారు. టిడిపి అధినేత చంద్రబాబుపై, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడుపై మంత్రి బూడి ముత్యాల నాయుడు అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల వారు తీవ్రంగా స్పందించారు. మండలంలోని పెదనందిపల్లి గ్రామంలో వారు మంగళవారం స్థానిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రా.. కదలిరా కార్యక్రమానికి వచ్చిన జన ప్రభంజనాన్ని చూసి మంత్రి బూడికి మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. మాడుగుల నియోజకవర్గంలో బూడి చేసిన అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, పోతల పాత్రునాయుడు, బండారు రామారావు, కొమరా బాబురావు, కొర్రుప్రోలు రామలింగస్వామి, దొగ్గ నాయుడు, జూరెడ్డి రాము, పోతల చిన్నం నాయుడు పాల్గొన్నారు.

ఓర్వలేక విమర్శలు : పైలా

కె.కోటపాడు : స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగిన సమావేశంలో టిడిపి నియోజకవర్గం నాయకులు పైలా ప్రసాదరావు మాట్లాడారు. బహిరంగ సభను విజయవంతం చేసిన నాలుగు మండలాల టిడిపి, జనసేన నాయకులుకు, కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. సభకు స్వచ్ఛందంగా తరలివచ్చిన జనసందోహాన్ని చూసి ఓర్వలేక మంత్రి బూడి మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దొంగలి మహేష్, దోకల నరసింహమూర్తి, కన్నూరు సూర్యనారాయణ, సర్పంచ్‌లు పూడి నారాయణమూర్తి, దాడి ఎరుకునాయుడు, వెలగల పైడం నాయుడు, బండారు దేముడు బాబు తదితరులు పాల్గొన్నారు.

భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలి

న్యాయవాదుల వంటావార్పు నిరసన

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : ఎపి భూ హక్కుల చట్టం రద్దు చేయాలని కోరుతూ నర్సీపట్నం బార్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం విధులను బహిష్కరించి కోర్టు ఆవరణలో వంటావార్పు నిరసన చేపట్టారు. నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రావాడ సత్యనారాయణ మాట్లాడుతూ, రైతులకు, ప్రజలకు తీవ్రనష్టం కలిగించే భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలని నెలలు తరబడి ఆందోళనలు, నిరసనలు చేస్తున్నా ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్టయినా లేకపోవడం విచారకరమన్నారు. వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఒ 512తో ప్రజల స్థిరాస్తుల విషయంలో వివాదాలు ఏర్పడితే,వాటిని పరిష్కరించే ధికారాన్ని సివిల్ కోర్టుల పరిధి నుండి తప్పించి, ప్రభుత్వం ఏర్పాటు చేసే జిల్లా స్థాయి ట్రిబ్యునల్‌కు కట్టబెట్టడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. ట్రిబ్యునల్ ఉత్తర్వులపై నేరుగా హైకోర్టుకు మాత్రమే అప్పీలు చేసుకునే అధికారం ఉందని, స్థానిక కోర్టులకు దీనిపై ఎటువంటి అధికారం లేకుండా చేశారన్నారు. దీంతో సామాన్యులు, చిన్నసన్నకారు రైతులు తమకు ఏదైనా భూవివాదం తలెత్తితే నేరుగా హైకోర్టులో పిటిషన్ వేసుకోవడమంటే ఎంతో వ్యయప్రయాసలతో కూడుకున్న వ్యవహారం కావడంతోపాటు, దీనిపై అవగాహన లేని ఎందరో తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. రెవిన్యూ అధికారుల నిర్వాకం, తప్పుల వలనే ఇప్పటికే అనేకమంది భూహక్కులను కోల్పోయి, కోర్టులు చుట్టూ తిరుగుతున్నారన్నారని, ముందుందు మరిన్ని సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రభుత్వం తక్షణమే ఈ చట్టాన్ని రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఇటంశెట్టి సూరిబాబు, లోక లోవరాజు, గోవర్ధనగిరి, సీనియర్ న్యాయవాది పొక్కునూరి నాగేశ్వరరావు, మెట్టా ప్రభాకర్, నరసింహం, అనిమిరెడ్డి గోవిందరావు, కెఆర్‌వి.సత్యనారాయణ, బుల్లిదొర, మహిళా అడ్వకేట్లు పాల్గొన్నారు.

వంటా వార్పు చేపడుతున్న న్యాయవాదులు

బోడి దొరకు వైద్య సేవలు అందిస్తాం

ఇడికి వినతిపత్రం అందజేస్తున్న అల్లూరి సంఘం ప్రతినిధులు

ప్రజాశక్తి-గొలుగొండ : గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు, గాం గంటం దొర మనవడు బోడి దొరకు అవసరమైన వైద్య సేవలు అందిస్తామని గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ మిషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.చిన్నబాబు అన్నారు. మంగళవారం అల్లూరి యువజన సంఘం వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పడాల వీరభద్రరావు, కార్యదర్శి శ్యామల వరలక్ష్మి, శివంగి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యుడు పోతిన వెంకటేశ్వరరావు తదితరులు గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. చిన్నబాబును కలిసి బోడిదొర అనారోగ్య పరిస్థితిని విన్నవించారు అలాగే కృష్ణదేవిపేటలో స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు, గంటం దొర సమాధులు ఉన్న అల్లూరి స్మారక పార్కులో కూలిపోయిన గోడ నిర్మించి, పార్కు అభివృద్ధికి తోడ్పడాలని వేడుకుని, వినతిపత్రం అందజేశారు. వీటిపై స్పందించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చిన్నబాబు వెంటనే పాడేరు ఐటిడిఎ పిఒ, ఎపిఒలకు ఫోను చేశారు. బుధవారం తానే స్వయంగా వారిని కలిసి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చిన్నబాబు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ సంచాలకుడు పి. శంకరరావు ఉన్నారు.

జగనన్న కాలనీలో యథేచ్ఛగా ఆక్రమణలు

-చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు

తామరంలో జగనన్న కాలనీలో ఆక్రమణలు

ప్రజాశక్తి-మాకవరపాలెం: రెవెన్యూ అధికారుల అండదండలతో మండలంలోని తామరం రెవెన్యూలో అవంతి కళాశాలకు ఎదురుగా ఉన్న జగనన్న కాలనీలో ఆక్రమణలు యథేచ్ఛగా సాగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. సుమారు 30 సెంట్లు ఖాళీ స్థలంలో సిమెంట్ పోల్స్ వేసి, మట్టితో స్థలాన్ని కప్పేస్తున్నారని అంటున్నారు. ఇటీవల తహశీల్దార్ బదిలీల తర్వాత, కొత్త రెవెన్యూ అధికారి మారడంతో అక్రమాలకు తెరదీసి, ఆక్రమాలకు కబ్జాలకు తెగబడుతున్నారని పలువురు అంటున్నారు. దీనిపై రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణలు, అక్రమాలకు పాల్పడిన వారితోపాటు, వారికి అండగా నిలిచిన వారిపై తగు చర్యలు చేపట్టాలని, ఆక్రమణలు తొలగించాలనికోరుతున్నారు. ఇదే ప్రాంతంలో కొత్తపాలెం మెయిన్ రోడ్డు వద్ద చిరువ్యాపారులను ఆగమేఘాల మీద తొలగించి, బోర్డులు పెట్టిన రెవెన్యూ అధికారులు, తామరం జగనన్న కాలనీలో ఆక్రమణలపై తాత్సారం చేయడంలో ఆంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

మాడుగులలో కూటమిదే గెలుపు

చంద్రబాబు సభ విజయంపై టిడిపి, జనసేన నేతలు

మాట్లాడుతున్న టిడిపి నేత అప్పలరాజు

ప్రజాశక్తి - మాడుగుల: రానున్న ఎన్నికల్లో మాడుగుల అసెంబ్లీ స్థానాన్ని తెలుగుదేశం జనసేన కూటమి గెలుచుకుంటుందని ఆయా పార్టీల నేతలు ధీమా వ్యక్తం చేశారు. కె కోటపాడు మండలం గొండుపాలెంలో చంద్రబాబు 'రా కదలిరా' విజయంపై ఆయా పార్టీల నేతలు మంగళవారం స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నేత, మాజీ ఎంపిపి పుప్పాల అప్పలరాజు మాట్లాడుతూ, చంద్రబాబు సభకు అభిమానంతో భారీ ఎత్తున తరలిరావడంపై ఆనందం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన అఖండ విజయానికి ఇది సంకేతమన్నారు. వేలాదిగా మహిళలు, యువకులు, అభిమానులు స్వచ్ఛందంగా 'రా కదలిరా' సభకు వచ్చారని, నియంత పోకడలున్న సిఎం జగన్‌ను, అరాచక వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడం ఖాయమన్నారు.

ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి రొబ్బ మహేష్ మాట్లాడుతూ, చంద్రబాబు సభకు జనసేన, టిడిపి శ్రేణులు భారీగా తరలివచ్చి, నూతనోత్తేజాన్ని నింపారని, అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షుడు వడ్డి రాజ్‌కుమార్, టౌన్ అధ్యక్షుడు రంజిత్ వర్మ, బిసి సెల్ మండల సెక్రెటరీ లెక్కల కాశీబాబు, జనసేన టౌన్ అధ్యక్షుడు ఇల్లపు రమేష్, వైస్ ప్రెసిడెంట్ రాకెటి నూకరాజు, ధరిమిశెట్టి అప్పలరాజు, మంచాల శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో అడవుల సంరక్షణ

సిసిఎఫ్ శ్రీకాంత్‌నాథ్‌రెడ్డి

కలప డిపోను తనిఖీ చేస్తున్న సిసిఎఫ్ శ్రీకాంత్‌నాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-గొలుగొండ : ప్రైవేట్ కంపెనీలు, సంస్థల సామాజిక బాధ్యతలో భాగంగా మొక్కలు నాటి, అడవులను సంరక్షించే చర్యలను చేపడుతున్నట్లు అటవీశాఖ విశాఖ రేంజ్ సిసిఎఫ్ ఎస్.శ్రీకాంత్‌నాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం గొలుగొండ, నర్సీపట్నం డివిజన్ గొలుగొండ కలప డిపోను సందర్శించారు. టేకు కలప వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ విశాఖ రేంజ్ పరిధిలో ఎన్‌టిపిసి, దివీస్ ల్యాబ్ వంటి సంస్థలతో అటవీ భూముల్లో మొక్కలు నాటి, వాటి సంరక్షణ చర్యలు చేపడుతున్నామన్నారు. ఆలివ్‌రెడ్లీ తాబేళ్ల సంరక్షణలో భాగంగా ఎన్‌టిపిసి సహకారంతో తాబేళ్లు సముద్రం నుండి బయటకు వచ్చి గుడ్లు పెట్టేందుకు వీలుగా ప్రత్యేక ప్రదేశాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

విశాఖ రేంజ్ పరిధిలో మూడు జిల్లాల్లో 98 వేల వెదురు అమ్మకాలు జరిగాయని, సి-ఫీజ్ రూపంలో ఇప్పటివరకు రూ.2.14కోట్లను వసూలు చేసినట్లు తెలిపారు. సాలూరు, అనంతగిరి, గొలుగొండ, పార్వతీపురంలలో టేకు అమ్మకం ద్వారా రూ.5.43కోట్ల ఆదాయం అటవీశాఖకు సమకూరిందన్నారు. రేంజ్ పరిధిలోని అన్ని డివిజన్లలో సోషల్ ఫారెస్ట్ ఆధ్వర్యంలో ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల ద్వారా ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి సౌజన్యంతో 257 హెక్టార్లలో అన్ని రకాల మొక్కలను ఐదు కోట్లు వరకు పెంపకానికి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. జూపార్క్‌లో రూ.నాలుగు కోట్లతో జంతువులకు వసతి సౌకర్యాలు కల్పించేందుకు ప్రైవేట్ సంస్థలు ముందుకు వచ్చాయన్నారు. అరకులో రూ.75 లక్షలతో ఇకో పార్క్ ఏర్పాటు చేయగా , రూ.20 లక్షల ఆదాయం వచ్చిందన్నారు. సిసిఎఫ్ వెంట డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సునీల్ కుమార్, రేంజర్ శ్రీనివాస్ ఎఫ్ఎస్ఒ సత్యనారాయణ, డిఎఫ్ఓ జగన్నాథ్ సింగ్ పాల్గొన్నారు

టౌన్ సిఐని కలిసిన టిడిపి కౌన్సిలర్లు

సిఐని అభినందిస్తున్న టిడిపి కౌన్సిలర్లు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : నర్సీపట్నం టౌన్ సిఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కాంతికుమార్‌ను మంగళవారం మున్సిపల్ టిడిపి కౌన్సిలర్లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ పరిధిలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ధనిమిరెడ్డి మధు, శ్రీకాంత్, వార్డు ఇన్‌ఛార్జిలు లాలం మురళీ, రావాడ నాయుడు, పైలా గోవిందరావు పాల్గొన్నారు.

'అధికారిని ఇరికించొద్దు'

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : హాస్టల్ విద్యార్థి మృతి కేసులో నిజాయితీ గల అధికారిని కుట్రపూరితంగా ఇరికించే ప్రయత్నాలు మానుకోవాలని నర్సీపట్నం టిడిపి దళిత నాయకులు నేతల నాగేశ్వరరావు, రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ వార్డెన్‌ను కాపాడడం కోసం ఎఎస్‌డబ్ల్యుఒ శ్యామలను ఇరికించాలని కొందరు కుట్ర చేస్తున్నారని దుయ్యబట్టారు. డబ్బులకు కక్కుర్తి పడి కొందరు ఆడుతున్న నాటకంలో నిజాయితీ గల అధికారిని బలి చేయడం సరికాదని, ఈ వ్యవహారంలో సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై ప్రతిఒక్కరూ స్పందించి, ఎఎస్‌డబ్ల్యుఒ శ్యామలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. మాలమహానాడు జిల్లా అధ్యక్షులు గాతాడ సహదేముడు, ఎంఆర్‌పిఎస్ నేత కోడి శ్రీను పాల్గొన్నారు.

ఎఎస్‌డబ్ల్యుఒకు బాసటగా నిలుస్తున్న టిడిపి దళిత నేతలు

బాలల హక్కుల పరిరక్షణలో భాగస్వామ్యం కావాలి

ప్రజాశక్తి-సీతమ్మధార: బాలల హక్కుల పరిరక్షణలో అధికారులంతా భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎస్‌సిపిసిఆర్) ఛైర్మన్ కేసలి అప్పారావు, సభ్యులు జంగం రాజేంద్రప్రసాద్, గొండు సీతారాం పేర్కొన్నారు. నగరంలోని ఒక హోటల్‌లో ఉత్తరాంధ్ర జిల్లాల స్త్రీ,శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ విభాగాలు, కార్మిక, విద్య, పోలీసు, వైద్య ఆరోగ్య, గ్రామీణ అభివృద్ధి, బిసి.వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు, బాలలతో కలిసి పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ సమన్వయంతో మంగళవారం ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఇటీవల కాలంలో నమోదైన బాలకార్మిక కేసులు ఎన్ని, వీరికి ప్రభుత్వం అందిస్తున్న మ్యాచింగ్ గ్రాంట్‌పై ఎటువంటి చర్యలు చేపట్టారు, లబ్ధి పొందిన వారి పూర్తి వివరాలపై కార్మిక శాఖాధికారుల నుంచి ఆరా తీశారు. ఈ ఆరు జిల్లాల్లో గత రెండేళ్లగా జరిగిన బాల్య వివాహాల కేసులు, ఎఫ్ఐఆర్‌లు ఎన్ని నమోదు చేశారు. బాల్య వివాహాల చట్టంపై ఎన్ని అవగాహనా కార్యక్రమాలు చేపట్టారో అడిగి తెలుసుకున్నారు. కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో బాలల హక్కుల ఉల్లంఘనలపై చర్చించారు.

గిరిజన ప్రాంతాల్లోని సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అందుతున్న భోజనం తీరు తెన్నులపై కూడా చర్చించారు. గిరిజన ప్రాంతాల్లో గైర్హాజరవుతున్న ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ ఉద్యోగుల వివరాలపై ఆరా తీశారు. అనంతరం అప్పారావు, రాజేంద్ర ప్రసాద్, సీతారాం మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో బాలల హక్కులు గెలవాలన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ ప్రోగ్రాం డైరెక్టర్ ఫ్రాన్సిస్ తంబి, స్త్రీ,శిశు,సంక్షేమ శాఖ ఆర్‌జెడి జి.చిన్మయిదేవి తదితరులు పాల్గొన్నారు.

వేగంగా జగనన్న ఇళ్ల రిజిస్ట్రేషన్లు

ప్రజాశక్తి -కోటవురట్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీల్లో లబ్ధిదారులకు కేటాయించిన ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుంది. మండల కేంద్రంలో 204 ఇళ్లస్థలాలను మంజూరు చేయగా, ఇప్పటి వరకు 58 లబ్దిదారులకు రిజిస్ట్రేషన్లు పూర్తి చేసినట్లు సచివాలయ కార్యదర్శి సతీష్ తెలిపారు, కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి అప్పారావు, లబ్దిదారులు పాల్గొన్నారు.

హస్తకళల ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన

ప్రదర్శనలో వస్త్రాలను చూపుతున్న దుకాణదారుడు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : చేనేత, హస్తకళ కళాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో విశాఖపట్నం రామా టాకీస్‌లోని అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం ప్రారంభించిన సాయి దుర్గ హ్యాండ్ లూమ్స్, హ్యాండీక్రాఫ్ట్ వారి చేనేత హస్త కళా ప్రదర్శనకు విశాఖ వాసుల నుండి విశేష స్పందన దక్కుతోంది. ఈ సందర్భంగా నిర్వాహకులు కె.హరీశ్, సలోమి మీడియాతో మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్‌లో వివిధ రాష్ట్రాలకు చెందిన చేనేత కళాకారులు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శిస్తూ నేరుగా విక్రయిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు నిర్వహించే ఈ ప్రదర్శనలో ప్రధానంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, కర్నాటక, జైపూర్, న్యూఢిల్లీ తదితర రాష్ట్రాల కళాకారులు రూపొందించిన వివిధ రకాల కళాత్మక వస్తువులు, వస్త్రాలు విక్రయిస్తున్నట్లు తెలిపారు. ప్రదర్శనకు ప్రవేశం ఉచితమని అన్నారు. ఈ నెల 18 వరకూ సాగే ఈ ఎగ్జిబిషన్‌లో సుమారు 50 స్టాల్స్ కొలువుదీరాయన్నారు.

ఉపాధి వేతన బకాయి చెల్లించాలి

ప్రజావేదికలో కైలాసపట్నం కూలీల ఫిర్యాదు

ఓపెన్ ఫోరమ్‌లో సమస్యలను విన్నవిస్తున్న కూలీలు

ప్రజాశక్తి- కోటవురట్ల : ఉపాధి పనులు చేస్తున్న తమకు దినసరి వేతనాలు సక్రమంగా అందడం లేదని మండలంలోని కైలాసపురం కూలీలు ఎన్ఆర్ఇజిఎస్ సామాజిక తనిఖీల ప్రజావేదిక సభలో అధికారులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉపాధి సామాజిక తనిఖీల ప్రజావేదిక నిర్వహించారు. ఎన్ఆర్ఇజిఎస్ ఏపిడి రోజా రమణి, విజిలెన్స్ అధికారిని నిర్మలాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ ఫోరంలో మండలంలోని 25పంచాయతీల్లో 2022-23 ఉపాధి పనులకు సంబంధించి గడిచిన వారం రోజులుగా సోషల్ ఆడిట్ బృందం నిర్వహించిన తనిఖీల నివేదికలను ప్రజావేదికలో వెల్లడించారు, కైలాసపట్నం గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు వేతనాలు సక్రమంగా అందలేదని ప్రజావేదికలో అధికారుల దృష్టికి తెచ్చారు. పలు గ్రామాలలో ఉపాధి పనుల సిబ్బంది లేని కారణంగా సామాజిక తనిఖీలకు పడిన ఇబ్బందులు, పనులకు సంబంధించి రికార్డులను కొందరు సరిగా అందజేయకపోవడం, ఫైళ్ల నిర్వహణ సరిగా లేకపోవడం వంటి గుర్తించిన లోపాలను ప్రజావేదికలో సోషల్ ఆడిట్ ఎస్ఆర్‌పి రామారావు సభ దృష్టికి తెచ్చారు, కార్యక్రమంలో ఎపిఒ గంగు నాయుడు, పలువురు ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

త్వరితగతిన సమగ్ర భూ రీసర్వే : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-రోలుగుంట : మండలంలో ఒడ్డిప, జె.నాయుడుపాలెం గ్రామాల్లో సమగ్ర భూ రీ సర్వే జరుగుతోందని, ఆయా గ్రామాల్లోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌డిఒ సిహెచ్ జయరాం సూచించారు. మంగళవారం మంగళవారం రోలుగుంట తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒడ్డిప, జె.నాయుడుపాలెం గ్రామాల్లో రీసర్వే త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను. ఎంకె.పట్నం విఆర్ఓ రాజులమ్మపై ఫిర్యాదులు అందాయని, వాటిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. తహశీల్దార్ రవిచంద్ర, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ అప్పారావు పాల్గొన్నారు.

చెన్నయ్ కారిడార్‌లో పనుల అడ్డగింత

పనులను అడ్డుకున్న నిర్వాసిత రైతులు

ప్రజాశక్తి- నక్కపల్లి : నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం, ప్యాకేజీ చెల్లించే వరకు వైజాగ్, చెన్నయ్ కారిడార్‌లో ఎటువంటి పనులు చేపట్టవద్దని టిడిపి, సిపిఎం నాయకులు, నిర్వాసితులు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని చందనాడ రెవిన్యూ పరిధిలో కారిడార్‌కు సేకరించిన భూములలో జెసిబితో తుప్పలు,డొంకలు తొలగింపు వంటి పనులను అధికారులు ప్రారంభించిన నేపథ్యంలో విషయం తెలుసుకున్న నిర్వాసిత రైతులు అక్కడకు చేరుకుని, యంత్రాల ముందు బైఠాయించి పనులను అడ్డుకున్నారు ఈ నేపథ్యంలో ఎపిఐఐసి అధికారులకు, రైతులకు వాగ్వివాదం చోటుచేసుకుంది..ఈ సందర్భంగా నిర్వాసిత రైతులు, నేతలు మాట్లాడుతూ భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు భూములతోపాటు కోల్పోతున్న ఇళ్లు, చెట్లకు నష్టపరిహారం, ప్యాకేజ్ ఇవ్వకుండా పనులు చేపట్టడం అన్యాయమన్నారు. వెంటనే అన్ని నిర్వాసిత గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి నిర్వాసిత రైతులతోపాటు ప్రభావిత గ్రామాల్లో వృత్తిదారులు, ఇతర ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరించిన తర్వాతే పనులు చేపట్టాలని కోరారు. లేకుంటే అడ్డుకోక తప్పదని హెచ్చరించారు. నిర్వాసితుల ఆందోళనకు తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు తదితరులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో అమలాపురం సర్పంచ్ శంకరరావు, ఎం.రాజేష్, నరసింగరావు, రోకళ్ల గోవిందరావు, పుణ్యమంతుల సత్తిబాబు, సూరకాసుల పెద్దకాపు, బాబ్జీ, అప్పడు, రావి అప్పారావు, పుణ్యమంతుల బాబ్జి పాల్గొన్నారు.

16న రవాణా రంగం బంద్‌ను

జయప్రదం చేయండి

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్

ప్రజాశక్తి - కలెక్టరేట్(విశాఖపట్నం) : ఈ నెల 16న జరగనున్న రవాణా రంగ బంద్‌ను జయప్రదం చేయాలని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం విశాఖ క్యాబ్ డ్రైవర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశం జగదాంబ దరి సిఐటియు కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశంలో రవాణా రంగం ఆరు కోట్ల మందికి పైగా ఉపాధి కల్పిస్తోందన్నారు. దేశాభివృద్ధిలో, ప్రజలకు నిత్యావసర వస్తువులు చేరవేయడంలో ముఖ్య భూమిక వహిస్తుందని తెలిపారు. ఇటువంటి రంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయూత ఇవ్వకపోగా భారాలు మోపుతున్నాయన్నారు. ఈ కాలంలో పెట్రోలు, డీజిలు ధరలు, టోల్ గేట్స్, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్, ఆర్‌టిఒ ఆఫీసు చలానా ఛార్జీలు విపరీతంగా పెంచారన్నారు. ఫలితంగా లారీ, వ్యాన్, టాటా మ్యాజిక్, క్యాబ్, ఆటో, చివరికి ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఆర్‌టిసి కూడా నష్టాల్లోకి నెట్టబడ్డాయన్నారు. వాహన ఓనర్ కం డ్రైవర్స్ అప్పుల పాలయ్యారన్నారు. రవాణా రంగంపై వేసే భారాలను ఉపసంహరించుకోవాలని, డ్రైవర్లకు సంక్షేమ చట్టం ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16న జరుగుతున్న రవాణా రంగ బంద్‌లో అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు బి.జగన్, అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్.శ్రీనివాస్, పోలినాయుడు, మోటార్ ట్రాన్స్‌పోర్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.అప్పలరాజు పాల్గొన్నారు.

'ఆడుదాం - ఆంధ్ర'కు విస్తృత ప్రచారం కల్పించాలి

మాట్లాడుతున్న విశ్వనాథన్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు, మరింత అత్యున్నతంగా తీర్చిదిద్దేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం - ఆంధ్ర రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని జివిఎంసి అదనపు కమిషనర్ కెఎస్.విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 9 నుంచి 13వ తేదీ వరకు విశాఖపట్నం వేదికగా జరిగే ఆడుదాం - ఆంధ్ర పోటీలకు సంబంధించిన ప్రచార ఏర్పాట్లపై మంగళవారం ఉదయం ఆయన తన ఛాంబర్లో వివిధ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శాప్, క్రీడాప్రాధికార సంస్థ, సమాచార పౌర సంబంధాల శాఖ, జివిఎంసి జోనల్ కమిషనర్లు, ప్లానింగ్ సెక్రటరీలు తదితరులు పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా విశ్వనాథన్ మాట్లాడుతూ నగరంలోని ప్రధాన కూడళ్లలో, ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో హోర్డింగులు, జెండాలు, బిల్ బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. క్రీడాకారులు దూర ప్రాంతాల నుంచి వస్తారు కాబట్టి వారికి స్వాగతం పలుకుతూ నగరం ప్రారంభంలో ఆనందపురం, అనకాపల్లి, గాజువాక, అగనంపూడి ప్రాంతాల్లో హోర్డింగులు పెట్టాలని సూచించారు. రైల్వే, బస్ స్టేషన్లలో వెల్‌కం కౌంటర్లు ఏర్పాటు చేయాలని, అక్కడ కూడా ఆడుదాం - ఆంధ్ర క్రీడా విశేషాలను తెలుపుతూ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో శాప్ డీడీ రమణ, డిఎస్‌డిఒ జూన్ గ్యాలియెట్, సమాచార పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు వి.మణిరామ్ పాల్గొన్నారు.

ఇవిఎంలలో ఓటు వేయడంపై అవగాహన

ప్రజాశక్తి -కొత్తకోట : ఇవిఎం మెషీన్లతో ఓటు వేయడంపై రావికమతం మండలం ములకలాపల్లి, చీమలపాడు గ్రామాలలో రెవెన్యూ అధికార్లు మంగళవారం మాక్ ఓటింగ్ నిర్వహించి అవగాహన కల్పించారు. ఆర్ఐ సతీష్, విఆర్ఓలు, గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా ఎలా ఓటు వేయాలో వివరించారు. ఈసందర్భంగా పలువురి ఓటర్ల సందేహాలను నివృత్తి చేశారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

ఒపిఆర్‌డికి వినతిపత్రం ఇస్తున్న పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి-నక్కపల్లి : పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని కోరుతూ పంచాయతీల పారిశుధ్య కార్మికులు డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు నాయకులు ఎం.అప్పలరాజు ఎం రాజేష్ ఆధ్వర్యంలో ఇఒపిఆర్‌డి డి.సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుతం తమకు నెలకు రూ.ఆరు వేలు వేతనం మాత్రమే చెల్లిస్తున్నారని, దీంతో కుటుంబపోషణ సాగక నానా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని, పిఎఫ్, ఇఎస్ఐ ఏటా బోనస్, రెండు జతల యూనిఫారాలు, షూస్, మాస్కులు, శానిటైజర్లు, సబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికులు నూకరాజు, శ్రీను, సూరిబాబు, రాజు, సత్తిబాబు పాల్గొన్నారు

ఉత్సాహంగా పోటీలు

పోటీలను ప్రారంభిస్తున్న నేతలు

ప్రజాశక్తి -కొత్తకోట : రావికమతం మండలం కొత్తకోటలో శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ తీర్థం సందర్భంగా మంగళవారం ఎడ్ల బళ్ల పోటీలు ఎంతో ఉత్సాహంగా జరిగాయి. పోటీలలో మొదటి, ద్వితీయ, తృతీయ. నాల్గవ స్థానాల్లో విజేతలుగా చుక్కపల్లి, ఎం.కోటపాడు. కూండ్రం.సింహాద్రిపురం గ్రామాలకు చెందిన ఎడ్ల బళ్లకు వరుసగా, రూ.15 వేలు. రూ.12వేలు. రూ.8వేలు. రూ.4వేలు చొప్పున నగదు బహుమతులను నిర్వాహకులు అందజేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్న వారందరికీ రూ.వెయ్యి చొప్పున ప్రోత్సాహమందించారు. తీర్థం సందర్భంగా మంగళవారం రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

బిసి సర్టిఫికెట్లు ఇవ్వాలని వినతి

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న కాపు నేతలు

ప్రజాశక్తి -కోటవురట్ల: కాపులకు బిసి సర్టిఫికెట్ ఇవ్వాలని మంగళవారం మండల కేంద్రంలో కాపు నాయకులు నిరసన చేపట్టారు, మంగళవారం మండల రెవెన్యూ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి నిరసన చేపట్టారు. కాపు సంఘం మండల నాయకుడు సుంకర బాబ్జి ఆధ్వర్యంలో తహసీల్దార్ వెంకటరమణకు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు సుంకర బాబ్జి నేతృత్వంలో మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
ఈ సందర్భంగా బిసి సంఘం మాట్లాడుతూ కాపులు అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారని, వారికి ప్రభుత్వం బిసి సర్టిఫికెట్ జారీ చేసి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలోకాపు నాయకులు అయ్యప్ప రెడ్డి బాబ్జి, ఎంపిటిసి సూర్యప్రకాష్, సర్పంచ్ గోపాలకృష్ణ, పలు గ్రామాల కాపు సంఘం నేతలు పాల్గొన్నారు.